# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 3, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలి



2లో...

2 లో..





## ఆన్ లైన్ వాల్యువేషన్
# టెస్టింగ్ పూర్తయింది

**ప్రభుత్వ అనుమతితో టెండర్ నోటిఫికేషన్ జారీ చేస్తాము**

**ఎస్‌యు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్**

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి తను చదివిన చదువుకు గుర్తంపునిచ్చేదే తనకు వచ్చిన మార్కులు. అయితే విద్యాలయాలు ప్రశ్నాపత్రం వెలువడక ముందు నుండి జవాబు పత్రాల మూల్యాంకనం వరకు అన్ని జాగ్రత్తలు తీసుకొని ఫలితాలు ఇవ్వాల్సి ఉంటుంది.



2లో...

## విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది

**వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ**

ధర్మపురి,ప్రభాతవార్త : సామాన్య ప్రజలు తమకు మెరుగైన విద్య,వైద్యం లభించాలని కోరుకుంటారని వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.

9 లో..



## ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటయ్యేనా..?

**ధర్మారంలో గుడ్ షెఫర్డ్ పాఠశాల భవన పరిశీలన**

**యుద్ధ ప్రతిపాదికన ఏర్పాటు చేయుటకు అధికారుల చర్యలు**

**మారుమూల గ్రామాల యువతకు వరంలాంటిది**

**ప్రభుత్వం ఉద్యోగుల నోటిఫికేషన్ విడుదల చేసే ఆవకాశం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు**

కోనరావుపేట, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి నిరుద్యోగ యువకుల్లో ఆశలు చిగురించాయి.



2 లో..

## పెద్దపల్లి పార్లమెంట్ తెరపైకి
# సుగుణ కుమారి..?

**కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సన్నాహాలు**

**మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశం అయినట్లు సమాచారం**

**పెద్దపల్లి నుంచి రెండు సార్లు గెలుపుతో ప్రజలలో పాత పరిచయాలు**

**రేసులో కుల సామాజిక వర్గంకు తోడు మహిళ అభ్యర్థిత్వం**

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం రానున్న ఎన్నికలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తయారుకానుంది. ఇక్కడి నుంచి ఇప్పటికే రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికైన మాజీ ఎంపీ డాక్టర్ చెలిమల సుగుణ కుమారి తిరిగి పెద్దపల్లి పార్లమెంట్ రాజకీయాల్లోకి చూడటం ఈ ప్రాంతంలో హాట్ టాపిక్‌గా తయారైంది. 1998వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అప్పటి వరకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్న జి.వెంకటస్వామిపై సుగుణ కుమారి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొంది పెద్దపల్లి పార్లమెంట్‌లో పసుపు జెండాను ఎగురవేశారు.

# ఆన్లైన్ వాల్యువేషన్ టెస్టింగ్ పూర్తయింది

మొదటి పేజి తురువాయి..



మరి ఏ విద్యాలయానికి అయిన పరీక్షల విభాగం అనేది ఆయువు పట్టు లాంటిది... శాతవాహన యూనివర్సిటీ(ఎస్‌యూ)లో ఉన్న అన్ని విభాగాల్లో కెల్ల పరీక్షల విభాగం అత్యంత ప్రధానమైందని, ఎంతో మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన భవితవ్యం అక్కడి నుండే వెలువడుతుంది. నిక్షిప్తమై ఉంటుంది. మరి అటువంటి విభాగంలో అందరూ అచి తూచి పని చేయడం ఎంతైన అవసరం. ఈ మద్యకాలంలోనే రాష్ట్రంలో జరిగిన కొన్ని సందర్భాలు చూశాము, పేపర్ లీకేజీ, జవాబు పత్రాల మూల్యాంకనంలో తప్పులు దొర్లటం వంటివి... ఏ మాత్రం అజాగ్రత్త వహించిన విద్యార్థుల భవిష్యత్, జీవితాలు చిన్నాభిన్నం అవుతుంటాయి. మరి శాతవాహన యూనివర్సిటీలో ఆన్లైన్ పేపర్ వాల్యువేషన్‌కు శ్రీకారం చుట్టి ఏ విధంగా సాధించారో యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి.శ్రీరంగ ప్రసాద్ వార్త దినపత్రిక ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు... వారి మాటలో ఏ విధంగా ఆన్‌లైన్ వాల్యువేషన్ టెస్టింగ్ సత్ఫలితాలు ఇచ్చాయో వివరించారు...ప్రభుత్వ, ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు 2021 డిసెంబర్‌లో ఆన్లైన్ వాల్యువేషన్‌పై ఈసీలో తీర్మానం చేశాము.. 2022 నుంచి విడతల వారీగా మొదట ఒక్క పీజీ కోర్సును తీసుకొని ఆన్‌లైన్ వాల్యువేశన్ శ్రీకారం చుట్టాము.. ఆ తర్వాత పీజీలో మరో కోర్సు, అనంతరం అన్ని డిగ్రీ కోర్సుల్లో ఆన్లైన్ వ్యాల్యువేశన్ ప్రక్రియ ప్రారంభించి విజయవంతం అయ్యాము.. మొదట ప్రశ్నాపత్రం ఆన్లైన్, ఆ తర్వాత జవాబు పత్రాల ఆన్లైన్ మూల్యాంకనం వంటి



కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో సమస్యలు ఎప్పటికప్పుడు సరి చేసుకొని ముందుకు వెళ్ళే సరికి దాదాపు సంవత్సరం కాలం పట్టింది... ఈ టెస్టింగ్ ప్రక్రియను గతంలో యూనివర్సిటీ రిజల్ట్ ప్రాసెస్ చేసే వారికి అందించడం జరిగింది. ఎందుకంటే ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో మూడి పడి ఉన్న అంశం కావడంతోనే అదే వెండర్‌కి ఇచ్చాము... శాతవాహన యూనివర్సిటీతో పాటు రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలు కూడా దాదాపు ఒకే సరి ఆన్లైన్ వాల్యువేశన్‌పై దృష్టి సారించారు... ఉస్మానియా యూనివర్సిటీలో కూడా ఆన్లైన్ వాల్యువేషన్ ప్రక్రియ విజయవంతం అయింది. వాళ్ళు ఈ మధ్యే టెండర్‌కి వెళ్ళడానికి నిర్ణయించుకున్నపటికి.. ఏదో లీగల్ సమస్య వచ్చి అగిపోయినట్లు తెలిసింది.. ఆ విషయాలు కూడా సరి చెక్ చేసి లీగల్ ఓపీనియన్ తీసుకొని, ఆన్లైన్ వాల్యువేషన్ కోసం ఎస్‌యూలో టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తాం.. ప్రభుత్వ అనుమతితో నోటిఫికేషన్ ఇచ్చి టెండరు నిర్వహిస్తాం.

## విద్య, వైద్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది

మొదటి పేజి తురువాయి..



ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో నిర్వహించిన హోమం, స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బ్రాహ్మణ సంఘం భవనంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని, లక్ష్మినరసింహస్వామి తమ ఇంటి దైవమని, స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ధర్మపురిలో వైద్య సేవలు ఏర్పాటు కోసం ప్రభుత్వం విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. పేద సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. సిఎస్ఆర్ నిదులు విద్య, వైద్యానికి అందాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది విషయంలో సరైన క్యాడర్‌తో పాటు అవసరమైన పరికరాలు ఉన్నప్పుడే మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించే విషయంలో తగిన చర్యలు తీసుకోలేదని, కేవలం భవనాలు నిర్మిస్తే వైద్య సేవలు అందించినట్లు కాదని అన్నారు. బారాస ప్రభుత్వం పదేళ్లు పాలించి నియంతృత్వ పోకడతో వ్యవహరించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులు పూర్తి కాకముందే తమ ప్రభుత్వాన్ని భరోసా నాయకులు విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినప్పటికీ నియంతృత్వ ధోరణిని తెలంగాణ ప్రజలు ఆమోదించరని, పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలు నిర్బంధంలో ఉన్నారని, నియంతృత్వ పాలనకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పిస్వేచ్ఛ ప్రపంచంలోకి వచ్చారని అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందని, ఎవరికీ చెందాల్సిన హక్కులు వారికి చెందినప్పుడే న్యాయం జరుగుతుందని అన్నారు. ధర్మపురిలో వైద్య పరంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేసుస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని పుణ్యక్షేత్రంలో ధర్మపురితోపాటు చుట్టుప్రక్కన ఉన్న మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, గోపాల్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, రామగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలి

**- ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- వేసవిలో తాగునీటి సమస్య రాకుండ చర్యలు**

**- టెక్స్‌టైల్ పార్క్‌లో పరిశ్రమలపై ఆరా**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** జిల్లా పరిధిలో గల ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం కలెక్టర్ అనురాగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూముల వివరాలు పక్కాగా ఉండలన్నారు. ఖాళీ స్థలాలు ఎన్ని ఎకరాలు ఉన్నాయో రికార్డ్స్ లో ఉండాలని వాటిపై తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆ భూములను విద్యా సంస్థలకు, ప్రభుత్వ శాఖలకు అవసరమయ్యే భవనాలకు వినియోగించాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని అదికారులకు సూచించారు. నీటి శుద్ది నుంచి మొదలు ఇంటింటికి నీటి సరఫరా వరకు క్షేత్ర స్థాయిలో ఐమైనా ఇబ్బందులు ఉన్నాయా..అనే వివరాలు క్షణ్ణంగా పరిశీలించి అన్ని వివరాలతో కూడిన సమగ్ర నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో ప్రస్తుతం ఉన్న నీటి నిలువలపై కలెక్టర్ ఆరా తీశారు. నీటి సరఫరా, సమస్యల పరిశీలనకు జిల్లా అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

**టెక్స్‌టైల్స్ పార్క్‌పై ఆరా...** సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో ఎన్ని పరిశ్రమలు అనుమతి పొందాయి...? ప్రసుత్తం ఎన్ని నడుస్తున్నాయి..అనే వివరాలను టెక్స్‌టైల్ పార్క్క ఆర్‌డిడి అశోక్‌రావును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లో మొత్తం 116 పరిశ్రమలు అనుమతి పొందాయని, ప్రస్తుతం 60 నడుస్తున్నట్లు జెడి తెలిపారు. మిగతా పరిశ్రమలు వివిద కారణాలతో మూతపడ్డాయని వివరించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర జలాశయం వద్ద చేప పిల్లల పెంపకం, దానికి కావాల్సిన స్థలం ఇతరల అంశాలపై వివరాలు ఆ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఇంజనీరింగ్ విభాగం పరిధిలో 2014 నుంచి ఇప్పటి వరకు ఎన్ని పనులు మంజూరయ్యాయి...ఎన్ని పూర్తయ్యాయి అనే సమగ్ర వివరాలను తనకు అందించాలని కలెక్టర్ సంబందిత అధికారులు ఆదేశించారు. అలాగే తంగళపల్లి మండలం పద్మనగర్ శివారులో చేపడుతున్న కేంద్రీయ విద్యాలయం నూతన భవన నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. ఎంత వరకు నిర్మాణం పూర్తయింది...ఎప్పటి వరకు పూర్తి చేస్తారనే వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో క్రిటికల్ కేర్ యూనిట్ క్వార్టర్ల నిర్మాణాలకు కావాల్సిన భూములను సేకరించాలని పనులు త్వరగా పూర్తి చేయాలని సిరిసిల్ల ఆర్‌డిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు పూజారి గౌతమి, ఖిమ్యానాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్‌డిఓలు ఆనంద్ కుమార్, మదుసూదన్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, మద్యమానేర్ ఈఈ జగన్, జౌళి శాఖ ఎడి సాగర్, ఇంట్రా ఈఈ జానకి, గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, చీఫ్ ప్లానింగ్ అదికారి పిబి శ్రీనివాస చారి, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, డిఈఓ రమేష్ కుమార్, ఆర్‌అండ్‌బి ఈఈ శ్యాం సుందర్, మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాది కల్పనా అధికారి రాఘవేందర్, మున్సిపల్ కమిషనర్‌లు అయాజ్, అన్వేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ తెరపైకి సుగుణ కుమారి..?

మొదటి పేజి తురువాయి..

1998వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అప్పటి వరకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్న జి.వెంకటస్వామిపై సుగుణ కుమారి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొంది పెద్దపల్లి పార్లమెంట్‌లో పసుపు జెండాను ఎగురవేశారు. రాజకీయ కురువృద్ధునిపై గెలుపొంది మహిళా సభ్యురాలిగా నూతన చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత ఏడాది కాలంలోనే జరిగిన మధ్యంతర ఎన్నికలలో కూడా సుగుణ కుమారి రెండోసారి గెలుపొంది రాజకీయంగా నిలబడినప్పటికీ ఆ తరువాత రాష్ట్ర రాజకీయాలలో సంభవించిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సుగుణ కుమారి 2004వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో పరాజయం పొందిన సుగుణ కుమారి ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లాంటి పరిణామాల వల్ల తెలంగాణ ప్రాంతంలో తెలుగు దేశం పార్టీ కనుమరుగైన నేపథ్యంలో సుగుణ కుమారి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తిరిగి రాజకీయాలలోకి తొంగి చూస్తున్న సందర్భంలో మంథని వాస్తవ్యురాలైన సుగుణ కుమారి మంథని శాసన సభ్యునిగా, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఇటీవల స్వయంగా కలిసి తన రాజకీయ భవిష్యత్ గురించి చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం. ఎస్‌సి రిజర్వేషన్‌కు చెందిన పెద్దపల్లి పార్లమెంట్‌లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుగుణ కుమారి, అందులో మహిళగా కూడా ఆమెకు కొన్ని కలిసి వచ్చే అవకాశాలు ఉన్నా యని భావిస్తున్నారు. కాగా, పార్లమెంట్‌లో మహిళల రిజర్వేషన్ కూడా 30 శాతం ఉండాల ని నిర్ణయించిన దరిమిలా ఈ సారి కొన్ని స్థానాల ను మహిళలకు కేటాయిస్తున్న విషయాన్ని కూడా పరిగణలో కి తీసుకుంటారన్న ప్రచారం కూడా విస్తృతంగా రాజకీయ వర్గాలలో ఉంది. ఈ సారి జరిగే పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత





ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో సుగుణ కుమారి అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకుంటారన్న వాధనలు కూడా వస్తున్నాయి. ఇది ఇలా ఉండగా, సుగుణ కుమారి తనకు కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

## పోలీసుల ఔదార్యం..
## గాయపడిన హోంగార్డుకు 65వేల ఆర్థిక సహాయం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం ఇందిరానగర్-శాలపల్లి గ్రామ సమీపంలోని మైనార్టీ స్కూల్ వద్ద 15రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం డీకొని గాయాలపాలైన తిరునహరి సంపత్ (హోంగార్డు)కు ఎసిపి జీవన్‌రెడ్డి, హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్, ఎస్సై రాజులు చికిత్స నిమిత్తం 65వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి ఔదార్యాన్ని చాటుచుకున్నారు. ముందుగా సంపత్ ఆరోగ్య క్షేమాలు తెలుసుకుని, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# నిరుపేద కుటుంబానికి పూర్వ విధ్యార్థులు ఆర్థిక సాయం అందజేత



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన గాజుల రాజేందర్ (టీకొట్టు) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన మరణం ఆక్స్ ఫర్డ్ 1998 - 1999 టెన్త్ బ్యాచ్ ను కలిచివేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేందర్ కు వెనుక ముందు ఆసరా లేకపోవడం, నిలువ నీడ లేకపోవడం చనిపోయిన తర్వాత అంత్యక్రియలకు స్మశాన వాటిక ఎదురుగా టెంటు వేసి ఉంచడం బాధించింది. సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న ఈ బ్యాచ్ రాజేందర్ కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని బ్యాచ్ తరపున సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. శుక్రవారం మృతుని భార్య సుజాతకు పదివేల రూపాయల ఆర్థిక సాయంతో ఆదుకుంది. ఈ కార్యక్రమంలో 1998 - 1999 టెన్త్ బ్యాచ్ బృందం సుకిన చందర్, కుడికాల వెంకటేశ్వర్లు, పులికంటి రాజేందర్, రమేష్, మామిడాల సురేష్, కిన్నెర రమేష్ లు పాల్గొన్నారు.

## మీ సహకారం వల్లే అభివృద్ధి సాధ్యమైంది
### - సర్పంచ్ ఎండి మంజూర్

**రామగిరి-ప్రభాతవార్త :** మండలంలోని లొంకకేసారం సర్పంచ్ ఎండి మంజూర్ ను సర్పంచ్‌గా పదవీ కాలం ముగిసిన సంధర్భంగా తన నివాసంలో లొంకకేసారం గ్రామానికి చెందిన యువజన నాయకులు పూలమాల,శాలువాతో సన్మానం చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఎండి మంజూర్ సర్పంచ్ గా ఎన్నికైనప్పటినుండి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని పట్టుదలతో మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్ది గ్రామాయికే ఒక ప్రత్యేకత తీసుకువచ్చారని మంజూర్ ను వారు అభినందించారు.మంజూర్ మాట్లాడుతూ మీరు ఆశిర్వదించారు కాబట్టే అబివృద్ధి సాద్యమైందని,పదవిలో లేకున్నా సరే నమ్ముకున్న ప్రజలకోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని,ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా తప్పకుండా తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్టల సదానందం,బోయిని శ్రీధర్,బండి శ్రీనివాస్,నామని రామూర్తి,ఒర్రె రాకేష్,నామని మహేష్,వేముల అనిల్,జాపతి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్,
## జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వివిఎస్‌వి రాజ్యలక్ష్మి తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7-10 తరగతులలో మిగిలిన సీట్ల ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన, ఉత్తమ ఫలితాలు, ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫారం, మధ్యాహ్న భోజనం, వివిధ పోటీ పరీక్షలు, స్కాలర్ షిప్ పరీక్షలపై ప్రత్యేక శిక్షన, విద్యార్థి దశ నుంచే ఒక రంగంపై పూర్తి నైపుణ్యాన్ని సాధించి, ఉపాధి పొందడానికి అవకాశం ఉండే ఒకేషనల్ కోర్సు, ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుట, శాశ్వతమైన మంచి భవనం, ఆట స్థలం, సైన్స్ ల్యాబ్, కేయాన్ ప్రొజెక్టర్ రూం, ఐఎఫ్పీఎస్, కంప్యూటర్ రూమ్‌తోపాటు విద్యార్థులను నేటి సమాజానికి తగిన విధంగా రూపొందించే అద్భుత మేధస్సు గల ఉపాధ్యాయ బృందం ఉందని అన్నారు. జనవరి 12 నుంచి ఈ నెల 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 1న హాల్ టికెట్ల డౌన్ లోడింగ్, 7న ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. మే 5న ఫలితాలు వెల్లడి అవుతాయని తెలిపారు. వివిరాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మూలకు పడ్డ ఆసుపత్రి అంబులెన్స్

## వివాదాస్పదంగా మారిన పరిస్థితి

*గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

గూడూరు సిహెచ్‌సికి చెందిన డిఎంఎఫ్ అంబులెన్స్ మూలకు పడి ఉంటున్న తీరు వివాదాస్ప దమ వుతున్నది. వాహనం ఎదురుగా ఉండి కూడా దానిని ఉపయోగించలేని పరిస్థితి ఉండడంతో గొడవలకు దారి తీస్తున్నది. సిహెచ్‌సికి వచ్చే పేషంట్స్‌కు అత్యవసర చికిత్స అవసరం ఉన్నప్పుడు వారి స్వంత ఖర్చుతో (డీజిల్‌కు) పట్టణ ప్రాంత పెద్దాసుపత్రులకు తర లించేందుకు అందుబాటులో ఉంచిన ఈ అంబులెన్స్ టైర్లు సరిగా లేవని పది రోజులుగా పక్కకు పెట్టి ఉంచారు. డిఎంఎఫ్ నిధులతో మూడేళ్ల క్రితం ఈ అంబులెన్స్‌ను సిహెచ్‌సికి కేటాయించారు. అయితే దీని నిర్వహణ కొరకు నిధులు ఇవ్వడం లేదని, మరమ్మతులు వచ్చినపుడు ఇబ్బంది అవుతున్నదని ఆసుపత్రి వర్గాలు చెప్పడం గమనార్హం! సుమారుగా 108 అంబులెన్స్‌లో ఉన్న సదుపాయాలతో ఉన్న ఈ అంబులెన్స్ నిర్వహణ విషయంలో ఈ మధ్య అనేక ఆరోపణలు కూడా తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో గత నెల ఓ అత్యవసర చికిత్స అవసరం ఉన్న ఓ పేషంట్‌ను వరంగల్ తరలించే క్రమంలో అంబులెన్స్‌లో ఆక్సిజన్ అందు బాటులో ఉంచని తీరుపై పేషంట్‌కు సంబం ధీకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆ తర్వాత కొద్ది రోజులకే అంబులెన్స్ టైర్లలో ఒకటి పగిలిపోయిందని ఆసుపత్రి ప్రాంగణంలోనే దానిని పక్కకు పెట్టి ఉంచారు. మరమ్మతులు చేయించి లేదా కొత్త టైరు వేయించి దానిని ఉపయోగంలోకి తెచ్చే దిశగా చర్యలు చేపట్టలేదు. కాగా మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై వచ్చిన వారిని కూడా వరంగల్ తర లించేందుకు ప్రయత్నించినపుడు ఈ అంబు లెన్స్ పని చేయడం లేదని చెప్పడంతో పేషంట్




బంధువులు ఆసుపత్రి సిబ్బందితో గొడవ పడ్డారు. ఇదిలా ఉండగా తనకే ఆరు మాసాలుగా వేతనం లేదని పగిలిన టైరును అతికించి బాగు చేయించడానికి డబ్బులు తానెక్కడి నుండి తేవాలని దానిని నడిపే డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేయడం కూడా గమనార్హం! ఇప్పటికైనా వైద్యశాఖ జిల్లా ఉన్నతాధికారులు ఈ అంబులెన్స్ నిర్వహణపై ధృష్టి సారించి తగిన నిధులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు



## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం మొర్రైయిపల్లి గ్రామానికి చెందిన గూడసాగర్ రెడ్డి (18) అనే ఇంటర్ సెకండియర్ విద్యార్థి ఉరివేసుకొని శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ముత్తారం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న గూడ సాగర్ రెడ్డి కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటున్నాడని, ఉద్యోగం వస్తుందో... లేదోనని బాధ పడుతూ ఉండేవాడని, తన వ్యవసాయ పొలం వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ మేరకు సాగర తండ్రి గూడ సంజీవ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**వేములవాడ, ప్రభాతవార్త:** బోయినపల్లి మండలం దుంద్రపల్లి గ్రామానికి చెందిన కందుల భూంరెడ్డి (57) అనే వ్యక్తి వేములవాడకు శుక్రవారం తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా సత్రాజపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. సత్రాజపల్లి గ్రామం వద్దకు భూంరెడ్డి తన మోటార్ సైకిల్‌పై రాగా, రోడ్డుపైన పెట్టిన జెసిబికి ఢీకొట్టి కింద పడిపోగా, తలకు బలమైన గాయం అయ్యి మృతి చెందాడు. భూంరెడ్డి కుమారుడు జీవన రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వాహన చోదకులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యానికి చేరాలని సిఐ పి.కరుణాకర్ వాహనదారులకు సూచించారు.

## ప్రమాదవశాత్తు రైలు నుండి కింద పడి వ్యక్తి మృతి



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున గోపాల్ ఛత్రియా (43) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు బండి నుండి కింద పడి మృతి చెందాడు. రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఒడిశా రాష్ట్రం జిల్లా బలంగీర్ గ్రామం భారుపాలికి చెందిన వ్యక్తిగా గుర్తించామని తెలిపారు. మృతుడు తన చిన్న కుమారుడు, కుమార్తె గ్రామస్తులతో కలిసి తురేకల స్టేషన్ లో ఏదో ట్రైన్ ఎక్కి అక్కడి నుండి రాయపూర్ కి వెళ్ళి అక్కడ ట్రైన్ నెం: 03253 సికింద్రాబాద్ స్పెషల్ ఎక్స్ ప్రెస్ ఎక్కి సికింద్రాబాద్ జనరల్ కోచ్‌లో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు బిజిగిరిషరీఫ్ రైల్వే స్టేషన్ కి కొంత దూరంలో కింద మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ద్రౌపదీ, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు కలదు. శవాన్ని జమ్మికుంట గవర్నమెంట్ హస్పటల్ లో భద్రపరిచారు. ఈ కేసును జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రత్యేక అధికారుల బాధ్యతల స్వీకరణ

*నెల్లికుదురు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

ఇటీవల సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో సర్పంచ్‌ల స్థానంలో సర్పంచ్‌ల ఎన్నికలు నిర్వహించేంతవరకు ప్రత్యేక అధికారులను నియ మించిన విషయం విధితమే.కాగ శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి, రావిరాల గ్రామాల ప్రత్యేక అధికారిగా స్థానిక తహశీల్దార్ కోడి చింతల రాజు బాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు ఉన్నటు వంటి బాద్యతలతోపాటు రావిరాల.బ్రాహ్మణకొత్తపల్లి గ్రామాల అభివృద్ధిలో తాము శాయశక్తులా కృషిచేస్తామని,గ్రామ ప్రజలు సహక రించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి అశ్వని,ఫీల్డు అసిస్టెంట్ జెల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**LOST**
I, Patakuri Santhosh Reddy S/o. Patakuri Venkata Reddy R/o H.No 1-93 venugumatla village, Gollapalli Mdl, Jagtial Dist. Have Lost My Original **Passport No: E4956566**
I was Proceeding on motorcycle Venugumatla village to Buggaram Village on Dt : 21-01-2024.if Found **Contact : 9505264295**

# పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధంకై ప్రేరణ తరగతులు



ఓదెల, ప్రభాత వార్త:

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఓదెల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గల 120 మంది పదవ తరగతి విద్యార్థులకు మార్చి 18వ తేది నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయుటకై ప్రేరణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రేరణ తరగతులు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ ప్రత్యేక అహ్వానితులుగా ఎంపిడివో జి. సత్తయ్యలు హజరై విద్యార్థులకు ప్రేరణ తరగతులను సిహెచ్ ఆగయ్య హెచ్ఎం, ఎస్. పురుషోత్తం హెచ్ఎం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో యాకయ్య మాట్లాడుతూ.... విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాయాలని, విద్యార్థులందరూ 10 జీపిఏ సాధించాలని, పెద్దపల్లి జిల్లాలో ఓదెలను ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని అన్నారు. అదే విధంగా ఎంపిడిఓ సత్తయ్య మాట్లాడుతూ... విద్యార్థులు అందరూ 100 శాతం ఉత్తీర్ణత పొందాలని కోరారు. ఓదెల మండలం ఎంఈవో ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ.... గతంలో విద్యార్థులందరూ ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరు అయ్యేవారని అన్నారు. విద్యార్థులు వేకప్ కాల్స్ కు స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ వై. రమేష్, జడ్పిహెచ్ఎస్ ఓదెల హెచ్ఎం వి. పోత్కపల్లి, హెచ్ఎం బి. సాంబయ్య, కొలనూర్ హెచ్ఎం ఎన్. ఏసుదాస్, గుంపుల హెచ్ఎం సిహెచ్ నిర్మల, కేజీబివి ఉపాధ్యాయులు అష్రఫ్, జహానా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీపీలకు స్పెషలాఫీసర్ల నియామకం

పాలకుర్తి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

మండలంలోని 36గ్రామపంచాయతీలకు గాను పాలన సౌలభ్యంకోసం 13క్లస్టర్లుగా గుర్తించి 13మంది ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులుజారీచేశారు. మండలంలోని 36గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా అయ్యంగారిపల్లి, పాలకుర్తి లకు జిల్లా మహిలా శిశుసంక్షేమ శాఖ అధికారి జయంతి, బిక్యానాయక్తండా, మల్లంపల్లి, హట్యాతండాలకు ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, బొమ్మెర, రాఘవాపురం, కిష్టాపురంతండాలకు ఆర్ అండ్ బి డీఈ జీవన్కుమార్, చీమలబావి తండా విస్నూర్, మైలారం గ్రామాలకు ఐసీడీఎస్ ఏఈ శశిధర్, చెన్నూరు, మంచుప్పుల, గుడికుంటతండాలకు ఐసీడీఎస డీఈ జి.గోపాల్, దర్దేపల్లి, టీఎస్కె తండా, పెద్దతండా కు తహసీల్దార్ వెంకటేశం, దుబ్బతండా ఎస్సీ, తొర్రూరు, శాతాపురం గ్రామాలకు ఆర్డబ్ల్యుఎస్ డీఈ సంధ్య, ఈరవెన్ను, కోతులబాద్, నర్సింగాపురం తండాలకు వ్యవసాయశాఖ ఏడీ అజ్మీర పరశురాంనాయక్, గూడూరు, గోపాలపురం, తిరుమలగిరి గ్రామాలకు ఎంపీడీవో వనపర్తి అశోక్కుమార్, హరిజనకాలనీ, లక్ష్మీనారాయణపురం, తీగారం గ్రామాలకు పీఆర్ ఏఈ శ్రీనివాసులు, పెద్దతండా బి, కొండాపురం గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ సుమంత్, సిరిసన్నగూడెం, వల్మిడి, ముత్తారం గ్రామాలకు ఎంపీఓ రవికుమార్, వావిలాల, నారబోయినగూడెం గ్రామాలకు పీఆర్ డీఈ పి.రామలింగచారిలను నియమిస్తూ కలెక్టర్ శివలింగయ్య ఉత్తర్వులు జారీచేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని దేవరుప్పుల ఎస్ఐ శ్రావణ్కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ముందుగానే పసగట్టి నిర్మూలిస్తే బాగుంటుందని తెలిపారు. గంజాయి, గుట్కావంటి మత్తు పదార్థాలు దిగుమతి చేసుకునే వారిపై నిఘాపెట్టి సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యువత మత్తుకు అలవాటుపడకుండా తల్లిదండ్రులతోపాటు గ్రామాల్లో పెద్దలు ప్రజాప్రతినిధులు తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలనకు అందరి కృఇ అవసరమని గంజాయి అమ్మకం, అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫీయా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాపకింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, హెడ్కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుళ్లు మసూద్, భాస్కర్, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.



## గ్రామాల ప్రత్యేక అధికారులు

తరిగొప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలనను ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఇన్చార్జి ఎంపీడీవో ఆలేటి దేవేందర్రెడ్డి ఆధ్వరనయంలో మండలంలోని అన్ని గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించారు. బొంతగట్టునాగారం, బొత్తలపర్రె, భోజ్యతండా గ్రామాలకు ఎమ్మార్వో ఎం.కిష్టయ్య, తరిగొప్పులకు మత్స్యశాఖ అధికారి బి.నాగులు, కొత్తతండా, జాలుబాయ్ గ్రామాలకు ఎంపీవో ఆలం, అక్కరాజుపల్లి, పోతారం, ఎంపీడీవో దేవేందర్రెడ్డి, మాన్సింగ్తడా వాచ్యతండా, పీఆర్ఏఈ ఎన్.బాబురావు, సోలిపూర్, అంకుశాపూర్కు మిషన్భగీరథ ఎంబీ ఏఈఈ నాగరాజును, నర్సాపూర్, మరియాపురంకు ఇరిగేషన్ ఏఈఈ శశికళను, అబ్దుల్నాగారంకు వెటర్నరీ డాక్టర్ ప్రియాంకను కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## వృక్షాలను సంరక్షించాలి

తరిగొప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :



వృక్షాలను సంరక్షించి పర్యావరణ సమతుల్యానికి దోహదపడాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలకు పిలుపునిచ్చారు. తరిగొప్పుల మండలం రూప్లాతండాలోని నర్సరీ వద్ద శుక్రవారం రోజున టీఎస్ఎస్ కళాకారులు కళాజాత నిర్వహించారు. మొక్కలు విరివిగా నాటి వృక్షాలుగా తీర్చిదిద్దాలని ప్రజలను కోరారు. అలాగే సీఎం రేవంత్రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల గురించి పాటల రూపంలో ప్రజలకు వివరించారు. ప్రభుత్వం మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు భద్రత కల్పించేందుకు గొప్ప పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, ఆరోగ్యశ్రీలో పదిలక్షల వరకు వెసలుబాటు కల్పించిందన్నారు. కార్యక్రమంలో టీంలీడర్ గడిపె బాలయ్య, కళాకారులు గద్దర్ సాంబయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్కుమార్, ఎడవల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

మండలంలోని కొన్నె గ్రామాభివృద్ధికి సహకరించాలని కొన్నె గ్రామ బీఆర్ఎస్నాయకులు కోడూరు శివకుమార్గౌడ్ శుక్రవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. కొన్నె గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, అలాగే త్వరలో నూతన జిమ్ ప్రారంభోతనసవానికి రావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు కొప్పురపు సిద్దారెడ్డి, వేముల లక్ష్మణ్గౌడ్, రామాంజనేయులు, శ్రీనివాస్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.




## పాలకవర్గ సభ్యులు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్పల్లి,గుమ్లాపూర్ గ్రామ పంచాయతిలో గ్రామ సర్పంచులకు వార్డు సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువలతో సన్మానించి,మేమొంటోలను అందజేశారు. ఈమేరకు గ్రామనికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో కొలువుదీరిన గెజిటెడ్ స్పెషల్ ఆఫీసర్లు

మల్యాల, ప్రభాత వార్త:



గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవికాలం ముగియడంతో ఆయా స్థానాల్లో గెజిటెడ్ హోదా కలిగిన అధికారులకు ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం మల్యాల మండలంలో గెజిటెడ్ అధికారులు స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలను చేపట్టారు. మల్యాల మేజర్ పంచాయతీలో జిల్లా వ్యవసాయ అధికారి పాక సురేష్ కుమార్ బాధ్యతలను చేపట్టి కార్యదర్శి రవీందర్ తో కలిసి పంచాయతీ ఆవరణలో మొక్క నాటారు. ముత్యంపేట, మేడంపల్లిలో ఎంపిడివో వెంకటేశం, రామన్నపేటలో తహశీల్దార్ మునిందర్, రాంపూర్, ఓబులాపూర్ లో నయాబ్ తహశీల్దార్ నీతూ, గొర్రెగుండం, తాటిపల్లి, బలవంతపూర్ లో ఎంపివో వాసవి, పోతారం, నూకపల్లిలో పిఆర్ ఏఈఈ జ్ఞానేశ్వర్, రాజారం, తక్కలపల్లిలో విద్యాధికారి శ్రీనివాస్, లంబాడిపల్లి, సర్వాపూర్ లో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, మద్దుట్ల, గుడిపేటలో పశు వైద్యాధికారి రాజ్ కుమార్, గొల్లపల్లి, మానాలలో ఏఈ ఇబ్రహీంలు బాధ్యతలు చేపట్టినట్లు మల్యాల ఎంపిడివో వెంకటేశం తెలిపారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం మేడంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త జనప గంగాధర్ కూతురు అక్షిత మరణించిన విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం మేడంపల్లి గ్రామానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# టియుడబ్ల్యూజె (ఐజెయు) స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా గోపాలచారి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా జగిత్యాల పాత్రికేయుడు రాగుల గోపాలచారి నియామకం అయ్యారు. గోపాల చారి కొన్ని సంవత్సరాలుగా జర్న లిస్టు యూనియన్‌కు వివిధ రకాలుగా సేవలం దిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జర్నలిస్టు యూనియన్‌కు రెండు పర్యాయాలు జిల్లా సంయుక్త కార్యదర్శిగా పని చేసిన సేవలు గుర్తించి తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కమిటీ నియమించింది. ఈ సందర్భంగా రాగుల గోపాలచారి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన,సమస్యల పరిష్కారానికి జిల్లా కమిటీ సహకారంతో కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర కమిటీకి,ఇండియన్ జర్నలిస్టు యూని యన్ సభ్యులు జె.సురేంధర్ కుమార్, ఎండి ఇమ్రాన్, టియుడబ్ల్యూ జెఐజెయు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు,చీటి శ్రీనివాస్ రావు, ఎ.ప్రదీప్ కుమార్,సీనియర్ జర్న లిస్టులకు జగిత్యాల జిల్లా పాత్రికేయు లకు గోపాలచారి కృతజ్ఞతలు తెలిపారు. గోపాలచారి నియా మకం పట్ల జగిత్యాల జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, పాత్రికే యులు, మిత్రులు,హర్షం వ్యక్తం చేశారు.

## నేడు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా జిల్లా స్థాయి టాలెంట్ పరీక్ష తేది 03.02.2024 శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల నందు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నాము.కావున మండల స్థాయిలో ఎంపిక కాబడిన ప్రభుత్వ,ప్రైవేట్ విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కో ఆర్డినేటర్ తులసి ఆగమయ్య కోరారు.

## ఎమ్మెల్యే కృషి వలన వాగులోకి నీరు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కృషివలనే మండలంలోని హుస్సేన్మియా వాగులోకి సాగునీరు వస్తున్నాయని మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం హుస్సేన్ మియా వాగును పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన మండల ప్రజాపక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.రైతులు పంటలు ఎండిపోకుండా చూస్తామని ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల అధ్యక్షుడుగా జనవేణ సదయ్య,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,అల్లం దేవేందర్,మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య, ఆషాడపు సురేష్,శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుగిరి స్పెషలాఫీసర్ బాధ్యతలు స్వీకరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :

మండలంలోని ఏడుగురు స్పెషల్ ఆఫీసర్స్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బురహాన్‌మియాపేట రజిత ధూళికట్ట ఎంపీడీవో శ్రీనివాస మూర్తి లాలపల్లి ఉమాపతి,ముప్పిరితోట అనిల్‌రెడ్డి,నారాయణపల్లె సూపర్డెంట్ మహేశ్వర్‌రెడ్డి,రాములపల్లె కిరణ్,రాకెల్దేవ్పల్లి సూర్యకళలు బాధ్యతలు స్వీకరించారు.

## కొలువుదీరిన ప్రత్యేక అధికారులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కొలువుదీరిన ప్రత్యేక అధికారులు ఇందులో భాగంగా గంగారం గ్రామపంచాయతీలో తహసీల్దార్ జహీద్ భాసా పదవి బాధ్యతలు స్వీకరించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులందరూ స్వాగతం పలికారు. ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులను అత్యధిక మార్కులు సాధించి గ్రామపంచాయతీకి వారి తల్లిదండ్రులకు పేరు తీసుకులావారన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న భూతగాదాలను నా వంతు కృషితో మాజీ పాలకవర్గం సహాయంతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఏవో ప్రత్యూష

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శుక్రవారం రోజున మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష వరి పంటల సందర్శించారు. ఆమె మాట్లాడుతూ వరి పొలంలో ఎక్కువగా మొగి,రెక్కల పురుగు ఉధృతంగా ఉన్నందున నివారణ చర్యలుగా క్లోరోతరాంనిప్రోల్ గుళికలు 3జీ వి కానీ,కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 8 కిలోలు చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఈవోలు డి.శ్రీవాణి రైతులు ఆశాడపు కొమురయ్య,మ్యాకల కనుకయ్య,కొంకటి కళ,కొంకణి అజయ్,రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల ప్రజా పరిషత్ మందిరంలో శుక్రవారం పంచాయతీ పాలకవర్గానికి పదవీకాలం ముడియడంతో సన్మాన కార్యక్రమం మండల అధ్యక్షుడు నూనేటి సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదవి ఉంటేనే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం ఉండకూడదని పదవి లేకున్నా ప్రజలకు సేవ చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా సర్పంచులు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,తహసీల్దార్ జహీద్‌పాషా,ఎంపీడీవో రామ్మోహన చారి,ఎంఈవో రాజయ్య,తదితరులు పాల్గొన్నారు

## వార్త పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందన

ఎలిగేడు,ప్రభాతవార్త :


విధులకు డుమ్మా కొట్టి పార్టీ చేసుకున్న మండల సిబ్బంది

జనవరి 25న వార్తా పత్రికలో విధులకు డుమ్మా కొట్టి పార్టీ చేసుకున్న మండల సిబ్బంది అనే వార్తకు జిల్లా కలెక్టర్ స్పందించి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎలిగేడు ఎంపిడివో బద్రి శ్రీనివాసముర్తి ఫైల్ నెంబర్ ఎ2/30/2024-1 ఎంపీ ఓ అనిల్‌రెడ్డి కి ఫైల్ నెంబర్ ఎ 2/30/2024-2 కింద జనవరి 30న షోకాజు నోటీసులు జారీ చేశారు. ఇద్దరు అధికారులు ఇచ్చిన వివరణతో జిల్లా అధికారి సంతృప్తి చెందకుంటే ఏ చర్య అయినా తీసుకోవచ్చని అధికారుల నుండి అందిన సమాచారం.

# జగిత్యాల వార్త

## సర్దార్ సర్వాయి పాపన్న త్యాగం మర్చిపోలేనిది

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



బహుజనుల ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన కృషి,త్యాగం మర్చిపోలేనిదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ధర్మపురి మండలకేంద్రంలోని చింతామణి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న శత్రువులకు వెన్ను చూపని ఒక వీరుడని,అలాంటి మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ధర్మపురి బుగ్గారం జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ,బాదినేని రాజేంధర్,ఎఎంసిచైర్మన్ రాజేష్,జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్,మండల శాఖ అధ్యక్షుడు ఎల్లాగౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డికి ఘనంగా సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



త్రిపుర గవర్నర్ వెనుగుమట్ల గ్రామానికి చెందిన గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన గొల్లపల్లి మండలం బిజెపి నాయకులు ఎలేటి లింగారెడ్డి ఘనంగా సన్మానించారు.శుక్రవారం దేవిశ్రీ గార్డెన్స్‌లో భారత సురక్ష సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పౌర సన్మానం వేడుకలు జరి గాయి. గొల్లపల్లి మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన సీనియర్ సిటిజెన్స్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని తెలంగాణ ఆల్ సీని యర్ సిటిజెన్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్య దర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వ ర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం దేవిశ్రీ గార్డెన్స్‌లోఁ భారత సురక్ష సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పౌర సన్మానం వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ జిఆర్ దేశాయ్,ప్రధాన కార్యదర్శి జి.విశ్వనాథం,పట్టణ కార్యదర్శి మానాల కిషన్,భారత సురక్ష సమితి జిల్లా అధ్యక్షుడు ఎసిఎస్ రాజు,కార్యదర్శి సింగం గంగాధర్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్‌లో భాగంగా బిజెపి కార్యకర్తల బూత్ కమిటి సభ్యులతో శుక్రవారం సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ హాజరై మాట్లాడుతూ పేదల సంక్షేమం మహిళా సాధికరత అంతర్గత భావ్య భద్రత సంస్కృతి, పునరుద్ధణ విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాల్లో ప్రధాని నరే ంద్ర మోడి నాయకత్వంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పరచాలని ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు మోడి అని తెలిపారు. గావ్ ఛలో బస్తీచేలో అభియాన్‌లో భాగంగా ప్రవాసి కార్యకర్తలు బూత్ స్థాయిలో ప్రచారాన్ని చేపట్టాలని నరే ంద్రమోడీ సంక్షేమ పథకాలను మహిళలకు, విద్యార్థులకు, యువకులకు బూత్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి వివరిస్తూ మోడీకి మద్దతు తెలపాలని ఆయా ప్రజలను కోరాలని బూత్ కమిటి పనితీరులపై సమీక్ష నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, బిజెవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, బిజెపి, బిజెవైఎం నాయకులు చెట్లపల్లి మీనా, డా.రఘు, సుంకెటి విజయ్, తోకల గంగనర్సయ్య, కొయ్యల లక్ష్మన్, కలికోట శ్రీకాంత్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, సామిరెడ్డి సునీత, వరలక్ష్మి, తోకల సత్యనారాయణ, సుంకె ఆశోక్, జుంగు అనిల్‌గౌడ్, విజయ్, రాజరెడ్డి, రాకేష్, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా బిజెపి మల్లాపూర్ మండల ఇంచార్జి రఘు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి మహిళ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎర్ర లక్ష్మి, బిజెవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజు, బిజెపి ఉపాధ్యక్షుడు గుయ్య మల్లేష్, సీనియర్ నాయకులు ముత్యాల చంద్రశేఖర్, శక్తి కేంద్ర ఇంచార్జిలు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## ఎన్‌వైకెఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అడ్వైసరీ బోర్డు మెంబర్‌గా రంజిత్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఎన్‌వైకెఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అడ్వైసరీ బోర్డు మెంబర్‌గా పట్టణానికి చెందిన బిజెపి నాయకుడు ఆర్మూర్ రంజిత్ శుక్రవారం నియమకమయ్యారు. ఇట్టి నియమక ఉత్తర్వులను మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ యూత్ అఫైర్స్ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆర్మూర్ రంజిత్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్‌కు, జిల్లా అధ్యక్షుడు మైడిపల్లి సత్యనారాయణ, కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, జెఎన్ సునీత వెంకట్, దొనికెల నవీన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టిజియుఎస్ డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టిజియుఎస్ డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నునావత్ రాజు, జరుపుల గోవిందలు శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టిజియుఎస్ ప్రక్షాన ఎమ్మెల్సీకి ప్రాతినిధ్యం సమర్పించినట్లు ఈ ప్రాతినిధ్యంలో ఈనెల 15న గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి ఇట్టి జయంతి నిర్వహణకు నిధులు పెంచగలరని, మల్లాపూర్‌లో గల మిని గురుకులం పాఠశాలను 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయగలరని, రాష్ట్రంలో పాఠశాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి భూక్య సరళ సురేందర్ నాయక్, నగవత్ బాలు నాయక్, రాష్ట్ర డిప్యూటీ సెక్రటరి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు బూక్య గోవింద్ నాయక్, టియన్‌జిఎ అధికారి హరి ఆశోక్‌కుమార్, ఏఈఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భూక్య సురేందర్ నాయక్, సర్పంచ్ ఆకుల రాజిరెడ్డి, ఎండి ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న అప్రెంటిస్ మేళా..

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2ః
ఈ నెల 12 మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బి.ప్రభాకర్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 12న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐటీఐ పూర్తి చేసిన యువత కోసం నిర్వహిస్తున్న అప్రెంటిస్ మేళాలో పాల్గొన్నాలని అన్నారు. జిల్లాలో ఐటీఐ పూర్తి చేసి యువతి, యువకులుఅప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అప్రెంటిస్ మేళా కోసం జిల్లాలోని సింగరేణి సంస్థ, ఐటీసీ బీపీఎల్, ఫీంమకేంతో పాటు హైదరాబాదకు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నట్లు, ఐటీఐ పూర్తి చేసి అప్రెంటిస్ చేయని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈ నెల 10న ఐటిడిఏలోని స్క్రాఫ్ సామాన్ల వేలంపాటు

భద్రాచలం ప్రభాతవార్త:
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం నందు పనికిరాని(స్క్రాప్) సామాన్లు ఈనెల 10వ తేదీన బహిరంగ వేలం పద్ధతిన అమ్మకమునకు ఉంచబడినవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మకమునకు ఉంచబడిన పాత సామాన్లు కంప్యూటర్ చైర్స్, ఆఫీస్ జెట్ ప్రింటర్, ప్రింటర్ కం ప్యాక్స్, ట్యూబ్ లైట్ ఫ్రేమ్స్, యుపిఎస్, మానిటర్స్, ప్లాస్టిక్ చైర్స్, ఎగ్జిక్యూటివ్ చైర్స్, ఓల్డ్ వుడెన్ బోర్డ్స్, బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్, కంప్యూటర్ కీబోర్డ్, క్యాటరేజెస్, కెనాన్ జిరాక్స్ మిషన్, ఆఫీస్ టేబుల్, ఎక్సైడ్ బ్యాటరీ, మౌస్, స్మాల్ యుపిఎస్, రౌటర్ అండ్ అడాప్టర్, ఏసీ డోర్స్, ఐరన్ చైర్స్, సిపియుఎస్(ఒకటిన క్యాబినెట్), సిపియుఎస్(విత్ మదర్ బోర్డ్స్), స్కానర్స్, కలవని ఆయన అన్నారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసిన వారు రూ.10వేలు ధరావతు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ రూపంలో ప్రాజెక్ట్ అధికారి, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారు పేరున తీసుకొని దరఖాస్తు ఫారంనకు జతపరిచి ఈనెల 10వ తారీకు మధ్యాహ్నం 1 గంట లోపల ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ వారి కార్యాలయంలో సమర్పించాలని, వేలంపాట అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి ప్రారంభిస్తారని, దరఖాస్తు ఫారం ఒక్కంటికి రూ.10వేలు చొప్పున చెల్లించి భద్రాచలం, ఐటీడీఏ కార్యాలయం నుండి పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి 5 గంటలలోపు ఈనెల 3 తేదీ నుండి 9వ తేదీ వరకు పొందగలరని, సదర్ పాత సామాన్లను తనిఖీని పని దినములలో ఐటీడీఏ కార్యాలయంలో చూసుకోగలరని, పై కార్యాలయం నుండి మిగతా వివరములు, నిబంధనల గురించి తెలుసుకోవాల నుకునే వారు 6302748692, 9948025774 ఫోన్ నెంబర్లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

# మెట్‌పల్లి డిగ్రీ కళాశాలలో పుస్తకాలు, బ్యాడ్జీల పంపిణీ



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం పిల్లల కోసం పథకం 'తొలిమెట్టు' కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం వాలంటీర్లకు, పిల్లల కోసం పథకం అమలుకు సంబంధించిన పుస్తకాలు, బ్యాడ్జీలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లల కోసం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నందుకు వాలంటీర్లను అభినందించారు. పిల్లల కోసం పథకాన్ని సక్రమంగా అమలు చేసి ఉత్సాహంగా పాల్గొంటున్న కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.వెంకయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ్య, ఆంగ్ల సహాయ అచార్యులు బిల్ల రాజేందర్, ఉపాధ్యాయులు గట్టయ్య, మధుబాబు, అంజయ్య, గణేష్, భోదేనతర సిబ్బంది బాబు, లక్ష్మి, నారాయణ, లింగం, భూలక్ష్మి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గవర్నర్‌కు పొంగులేటి దంపతులు శుభలేఖ

**- నా సోదరుడు కుమారుడి వివాహానికి రండి**



ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 02:
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్ ను శుక్రవారం రాజ్‌భవన్‌లోని ఆమె నివాసంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతులు శుభలేఖను స్వయంగా వెళ్లి అందచేశారు. నా సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కుమారుడు లోహిత్‌రెడ్డి వివాహవేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించాలని కోరారు.

# పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం లక్నెపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఓరియంటేషన్ 2024 కార్యక్రమ పరిశీలించారు. జనవరి 31 ఫిబ్రవరి రెండో తేది వరకు మూడు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తున్నదని, అందులో భాగంగా ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో 10 తరగతి తొలిమెట్టు లాంటిదని,



విద్యార్థులు ఇష్టపడి చదివి పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ గ్రేట్ పొందేలా బోధించాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు రాతపరమైన అంశాలను జాగ్రత్త ప్రజెంట్ చేసే విధంగా తగిన సమయం నుంచి జవాబు రాసే విధానాన్ని పాటించాలన్నారు. విద్యార్థులు అత్యధిక జీపీఏ 10/10 సాధించే మెలకువలు పాటించాలని సూచించారు. రాభోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భయం, ఆందోళన లేకుండా దైర్యంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈవో రత్నమాల, హెడ్మాస్టర్ మాధురి, రిసోర్స్ పర్సన్స్ ఇతరులు పాల్గొన్నారు.

# పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు

**-పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం**

**-జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్**

మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో చిన్నపిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకొని వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా ఈ యేడాది అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య నేతృత్వంలో 58మంది బాలకార్మికులకు విముక్తి కల్పించి వారిని చైల్డ్‌లైన్ వెల్ఫేర్ కమిటి ఎదుట హాజరు పరిచి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇందులో ప్రతిభ కనభర్చిన ఆర్.ఎస్.ఐ సునందా, ఎస్సై మౌలానాలను అభినందించి శుక్రవారం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో ప్రధానంగా బాలకార్మిక వ్యవస్థ ఒకటని అన్నారు. 5నుండి 14సంవత్సరాల లోపు పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లైతే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లే అన్నారు. బాల కార్మికులుగా కొన సాగుతున్న వారికి సరైన విద్య లేకపో వడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపో తున్నాయని పోటీతత్వం నిండిన సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడి పోతున్నా రన్నారు. దీంతో వారి పెద్దపెరిగాక ఉపాధి దొరుకక పలువురు నేరాలకు పాల్పడు తున్నా రన్నారు. జిల్లాలో బాలలను కార్మికులుగా పెట్టుకున్న 38మంది యజమానులపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కి లేదా చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రి నెంబర్ 1098కు ఫోన్ చేసి సమాచారం అంది ంచాలన్నారు.



# ఉపాధిహామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

**-అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్**

బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

ఉపాధిహామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలని ప్రతీ కూలీకి వందరోజుల పని కల్పించాలని రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, నర్సరీల్లో ప్రజలకు అవసరమయ్యే మొక్కలు నాటాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆలీంపూర్ నర్సరీని పరిశీలించిన అనంతరం ఉపాధిహామీ పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి అక్కడ కూలీలతో మాట్లాడారు. ఈజీఎస్ దినోత్సవం సందర్భంగా ఉపాధిహామీ కూలీలు పోలేబోయిన నర్సింహులును శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. అనంతరం జీపీ రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెలాఖరు వరకు ఇంటి, నల్లాపన్నులు వందశాతం పూర్తి కాఆలని ఆదే శించారు. జీపీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఉపాధి కూలీలు ఎంతమంది పనిచేస్తున్నారు, జాబ్‌కార్డులు ఎన్ని, ఇంటి,నల్లాపన్నుల డిమాండ్ ఎంత, ఎన్ని ఇండ్లు ఉన్నాయని, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించారా అన్న విషయాలపై పంచాయతీ కార్యదర్శి రేవతిని అడిగి



తెలుసు కున్నారు. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి నందున ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైందని, ప్రజలకు అధికారులు జవాబుదారితనంగా వ్యవహరించాలన్నారు. ప్రతీరోజు తాగునీటి సరఫరా సక్రమంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఉపాధిరికార్డులను ఆయన పరివృలించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, ఎంపీడీవో రఘురామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలను అన్ని వసతులతో సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. శుక్రవారం ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి కావాల్సిన వసతులను నివేదికలో పొందుపర్చాలని ప్రస్తుతం ఉన్న వసతులను నమోదు చేసి అందజేయాలన్నారు. అదేవిధంగా భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛావాతావరణంలో జరిగేలా ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ మాట్లా డుతూ అధి కారులు సమన్వయంతో పోలింగ్ కేంద్రాలను సంయు క్తంగా కలిసి సంద ర్శించా లన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వారిగా నివేదిక ఇవ్వాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్, అధనపు ఎస్పి చెన్నయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, డీఆర్డీఏ పిడి సన్యాసయ్య, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కేంద్రలో ఈ నెల 5వ తేది నుండి నిర్వహించే ఈవీఎంల మొదటి దశ తనిఖీ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ శుక్రవారం పరిశీలించారు. అక్కడ చేస్తున్నట ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్దాశుక్లా, హనుమకొండ ఆర్డీవో ఎల్.రమేష్, ఇతర అధి కారులతో కలిసి తనిఖీ చేశారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

# మంత్రి శ్రీదర్‌బాబుకు తప్పుడు సమాచారం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామగిరి-ప్రభాతవార్త :



జనవరి 31 తేదిన శిలాపలాకాల ఏర్పాటు చేసిన విషయంలో ఎంపీడీఓ,ఎంపీఓ,పంచాయతీ కార్యదర్శి హాజరు కాలేదని,నాగేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం కట్టకుండా కట్టినట్టు మంత్రి శ్రీదర్‌బాబుకు,జిల్లా కలెక్టర్ కు తప్పుడు సమాచారం ఇచ్చి ప్రోటోకాల్ పాటించలేదని తనపై కలెక్టర్‌కు పిర్యాదు చేసారని మాజీ సర్పంచ్ కొండవేణ ఓదెలు ఆరోపించారు.తన సొంత ఖర్చులతో పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు జ్ఞాన సరస్వతి విగ్రహ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గతంలో చేసిన పనులకు సంబంధించిన శిలాపలకాలను గతంలోనే ఏర్పాటు చేసుకున్నామని,అక్టోబర్ 05న శిలాపలకం అతికించడం జరిగిందన్నారు.అదేవిధంగా తనయొక్క పదవి కాలం చివరి రోజున శిలాపలాకాల దగ్గర గ్రీన్ క్లాత్ పెట్టుకోని పాలకవర్గం సభ్యులు మాత్రమే ఫోటో దిగడం జరిగిందన్నారు.ఏ ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని ఎంపీడీఓ,ఎంపీఓ లు కూడా హాజరు కాలేదని కేవలం అభివృద్దిని చూసి ఓర్వలేకే నామీద వ్యక్తిగత కక్ష్యలతో అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తనతో ఏదైన ఇబ్బంది జరిగితే తనపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి కాని అధికారులను ఇబ్బందుల్లో పెట్టడం సరికాదని కొండవేణ ఓదెలు స్పష్టం చేశారు.

# ఉత్తమ డ్రైవర్‌లకు ప్రశంసా పత్రాలు అందజేత

మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు కేటాయించిన ప్రభుత్వ వాహనాలు మైంటెనెన్స్ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనభర్చిన డ్రైవర్స్ సిబ్బందికి శుక్రవారం జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనాలను ఏ.ఆర్ డిఎస్పి విజయ్‌ప్రతాప్, ఎస్.బి సిఐ బాలాజీ వరప్రసాద్, ఆర్.ఐ ఎంటివోల టీంలచే వాహనాల కండిషన్‌పై ఇన్‌స్పెక్షన్ చేసి రిపోర్టు తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాలను సక్రమంగా ఉపయోగించుకొని కండిషన్‌లో ఉండేలా ఎప్పటికప్పుడు చెక్‌చేసుకొని విధులు నిర్వహించిన డ్రైవర్‌లను అభినందించారు. ప్రతి సంవత్సరం ఇదేవిదంగా ఇన్‌స్పెక్షన్ నిర్వహించి ప్రతిభ కనభర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని డ్రైవర్‌లు తమకు కేటాయిచిన వాహనాలు కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ఆర్.ఐ ఎంటివో సోములు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టబద్దుల దరఖాస్తు గడువు తేది పొడగించాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టబద్దుల దరఖాస్తుల గడువు ఫిబ్రవరి 6తో ముగుస్తుండగా దరఖాస్తు గడువు తేదిని పెంచాలని కోరుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేష్‌కి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. యువతి, యువకులు, విద్యావంతులు దూర ప్రాంతా లలో ఉన్నందున ఇట్టి విషయాలన్నింటిని పరిగణలోకి తీసుకొని భారత ఎన్నికల కమీషన్‌కు జిల్లా కలెక్టర్‌కు నివేదించి గడువును పొడిగించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రీనివాస్, ఎర్రబెల్లి కాంతరావు, నాగెల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలు తూచా తప్పక పాటించాలి

### - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంవిఐ చంద్ర కిషోర్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** రోడ్డుపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలు తూచా తప్పక పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంవిఐ చంద్ర కిషోర్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞాన దీప్ పాఠశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ చంద్ర కిషోర్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బైక్‌పై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్‌ను గమనిస్తూ నెమ్మదిగా రోడ్డు దాటాలని, మొక్కై వంగనిది మానై వంగున అన్నట్లుగా చిన్నప్పటి నుంచి ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై వెళితే ఎలాంటి ప్రమాదాలు జరగవని సూచించారు. ఎక్కువ వేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో



పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ చంద్ర కిషోర్, పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సి జార్జ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల భద్రత.. మనందరి బాధ్యత

### - అప్రమత్తతో నడుచుకోవాలి.. జిల్లా వైద్యాధికారిని లలితాదేవి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** బాలికలు నేటి సమకాలిన సమాజంలో ధైర్యంతో అన్ని వేళలా అప్రమత్తతో నడుచుకోవాలని వారి భద్రత ఈ సమాజం మనందరి బాధ్యతగా గుర్తించుకోవాలని కరీంనగర్ జిల్లా వైద్యాధికారిని డాక్టర్ లలితాదేవి అన్నారు. శు క్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని కెజిబివి పాఠశాలలో స్నేహిత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైనారు. డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ బాలికలు మంచి స్పర్శ, చెడు స్పర్శలో తేడాలను గమనించి, అభద్రతతకు లోనుకాకుండా అన్ని వేళలా అప్రమత్తంగా ఉన్నప్పుడే తనకు తానే రక్షణగా మారి, ఎదుటివారికి సహకరించే విధంగా బాలికలు ఉంటారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కె సుప్రియ మాట్లాడుతూ బాల బాలికలకు జెండర్ క్వాలిటీ గురించి బోధించాలన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తున్నారని, వారిని మరింత ఎంక్రేజ్ చేయాలని ఆమె విజ్ఞప్తి చేసారు. బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని, బాలికలకు ఉన్నత విద్య చదివేలా తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేసారు. నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైం గురించి ఆమె



వివరించారు. డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ చందు మాట్లాడుతూ పాఠశాలలో, ఆరుబయట బాలికలపై జరిగే లైంగిక దాడులను గమనించాలని వారు తెలిపారు. ఎవరైన బాలికలపై అసభ్య ప్రవర్తించిన వెంటనే సంబంధిత పాఠశాల, కళాశాల హెడ్ మాస్టర్‌లకు గానీ, కుటుంబ సభ్యులకు ఆవెంటనే తెలియజేయాలని బాలికలకు సూచించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శిరీష, ఏఈవో సిహెచ్ లక్ష్మణ్, డాక్టర్ కుద్‌సియా, ఆర్పి స్వరూప, పాఠశాల బాలికలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న మున్సిపల్ అవిశ్వాసంపైన ప్రత్యేక సమావేశం

### - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపైన మున్సిపల్‌కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసంపైన ఈనెల 16న మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తూ పెద్దపల్లి కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ శు క్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 16న నిర్వహించే అవిశ్వాస తీర్మాణంపైన నిర్వహించే ప్రత్యేక సమావేశానికి ప్రిసైడింగ్ అధికారిగా మంథని ఆర్డీవో హనుమనాయక్‌ను జిల్లా కలెక్టర్ నియమించారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్టశైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపైన అవిశ్వాసం ప్రకటిస్తూ బిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన 7గురు కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు మొత్తం 9మంది అవిశ్వాస తీర్మాణాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్‌కు అందించారు. దీనిపైన స్పందించిన కలెక్టర్ 15రోజుల గడువుతో ఈనెల 16న అవిశ్వాసంపైన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన నోటీసులను మున్సిపల్ పాలక వర్గానికి



అందించే విధంగా మునిస్పల్ కమీషనర్ మల్లికార్జున స్వామికి కలెక్టర్ కార్యాలయం నుండి నోటీసు ప్రతులు అందించారు. మరో 14రోజుల్లో మునిస్పల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ రాజకీయ భవితవ్యం తేలనున్నది.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో రెండు విభాగాలలో బహుమతులందుకున్న రాగినేడు విద్యార్థులు

### - డిఇఓ మాధవి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయుడు తమ ప్రతిభతో రాణించి, దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న రెండు విభాగాలలో బహుమతులు పొందినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రారంభమై 5 రోజులపాటు విజయ వాడ మురళీ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఎస్ఐఎస్ఎఫ్ 2023 గురువారం రాత్రి ముగిసింది. పెద్దపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాగినేడు విద్యార్థులు 9వ తరగతి ఆర్.కీర్తన, 8వ తరగతి బి.సాత్వికలు తమ గైడ్ టీచర్ కె.జగదీశ్వర్ రెడ్డి సహాయ, సహకారాలతో రూపొందించిన పోర్టబుల్ వీల్ చైర్ ర్యాంప్ ఎగ్జిబిట్ సీనియర్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచి బహుమతినందుకున్నది. అలాగే






బోధనోపకరణముల విభాగం టీచర్ కేటగిరిలో సుల్తానాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాల పూసాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పి.సురేందర్ ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పేరిట ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకొని భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి ప్రత్యేక బహుమతి పొందినట్లు డిఇఓ పేర్కొన్నారు. సదరన్ ఇండియా సైన్స్ ఫేర్ ముగింపు సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి బి.శ్రీనివాస్ రావు, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డాక్టర్ బి.ప్రతాప్ రెడ్డి, విఐటిఎం బెంగళూర్ క్యూరేటర్ జ్యోతి మెహ్రా చేతుల మీదుగా బహుమతులనందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.ఆగయ్య, డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు శుక్రవారం నాడు వేర్వేరు ప్రకటనలలో బహుమతులనందుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది



### - దళిత, బిసి బంధు లే బిఆర్ఎస్ ప్రభుత్వానికి శాపంగా మారాయి
### - ఎంపి అభ్యర్థికి బారీ మెజార్టీ అందించాలి - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వార బిఆర్ఎస్ నాయకులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేయటం జరుగుతుందని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులు, బిసిల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళితబంధు, బిసి బంధు పథకాలు పార్టీకి శాపంగా మారాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు అమలు చేయలేని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని కా ంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వందరోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయని పక్షంలో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంను నిలదీయటం జరుగుతుందన్నారు. పది సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి వారికి ఆదుకుందని కెసిఆర్ పాలనలో అందరు సంతోషంగా ఉన్నారని విద్యుత్ కోత లేకుండా సాగునీటికి ఇబ్బందులు పడకుండా సంతోషంగా ఉన్నారని రైతు బందు ద్వార రైతులు సంతోషంగా పంటలు పండించుకున్నారని ఆయన అన్నారు. ప్రజలను రెచ్చగొట్టడలంలో ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయటంలో సోషల్‌మీడియా ద్వార ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లటంలో బిఆర్ఎస్ పార్టీ విఫలమైందని ఆయన అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా సిట్టింగ్ అభ్యర్థికి గాని మరోకరికిగాని టికెట్ ఇచ్చినా అందరు సమిష్టిగా కలిసి మెజార్టీని ఇవ్వాలన్నారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హైదరరాబాద్ పట్టణ శివారులో జరిగిన అభివృద్ధిని చూసి అక్కడి ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించి గెలిపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యపర్చటంలో బిఆర్ఎస్ పార్టీ వైఫల్యం చెందినదన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరు కృషిచేయాలన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మదు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమపైన చేసిన ఆరోపణలను కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న వారు నిరూపించాలన్నారు. నియోజకవర్గం ప్రజలు ప్రతిసారి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలకు మోసపోతున్నారని అన్నారు. అదేవిధంగా తన ఇంట్లో అన్నం తిన్న తమ పార్టీ కౌన్సిలర్లతోనే తనకు విషం పెట్టించే విధంగా తన బార్య మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన అవిశ్వాసం పెట్టారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ప్రమాదంలో మరణించిన వారికి పార్టీ నుండి ఇన్సురెన్సు డబ్బులను చెక్కు రూపలో అందించారు. మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డిజిఎం పర్సనల్‌కు సిఐటియు నేతల సమ్మె నోటీసు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో భాగంగాసింగరేణి ఆర్జీ 2 డివిజన్ సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కుంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డిజిఎం పర్సనల్‌కు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును నాయకులు శుక్రవారం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కూలీలు, అన్ని పరిశ్రమల్లో ఉన్నటువంటి అందరూ కార్మికులు పెరుగుతున్న నిత్యవసర ధరలకు, ఇన్‌కంట్యాక్స్ పేరుతో జరుగుతున్న దోపిడీ విధానాలను, కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన లేబర్ కోడ్‌లను, రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని చేపట్టే దేశ వ్యాప్త సమ్మెలో బొగ్గు గని కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాం సాగర్, ప్రసాద్, రమేష్, వినేష్, శ్రవణ్, శ్రీధర్, జగదీష్, కిషోర్ తదితరులున్నారు.



# కరీంనగర్‌లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల వరుస స్పెషల్ డ్రైవ్, వాహన తనిఖీలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్‌లు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ.. శుక్రవారం కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థుల భద్రత దృష్ట్యా పిల్లలను స్కూల్‌లకు చేరవేసే ప్రైవేటు బస్సులు, వ్యాన్‌లు, ఆటోలపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించామన్నారు. డ్రైవర్లకు యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటుగా, డ్రైవర్స్ చరిత్ర గతంలో ఏమైనా రోడ్డు ప్రమాదాలకు గురిచేసిన కేసులు ఉన్నాయా లేదా ఆరాదీశామన్నారు. వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్స్, ఇతర ధ్రువపత్రాలు, పొల్యూషన్, ఇన్సూరెన్సులు తనిఖీ చేశారు. స్కూల్ బస్సులు, వ్యాన్‌లు, ఆటోలు, టెంపో వాహనాలను నడుపుతున్న డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వివిధ స్కూళ్ళు, కాలేజీలకు చెందిన 52 వాహనాలను తనిఖీ చేశామన్నారు. సరైన ధృవపత్రాలు లేని 18 మంది వాహనాలను గుర్తించి వారికి ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామన్నారు. ఈ తనిఖీల్లో చాలా వరకు స్కూళ్లకు చెందిన బస్సుల్లో చిన్న పిల్లల కోసమై కేర్ టేకర్‌లు అందుబాటులో ఉంచట్లేదని గుర్తించామన్నారు.ఆయా పాఠశాలలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించామన్నారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా స్కూల్ బస్సులు, వాన్‌లు నడిపే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్సుతో పాటుగా వాహనానికి సంబంధించిన అన్ని సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిన్




నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు. కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌తో పాటుగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఇషాక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ పోరాటయోధులకు సమరయోధులుగా గుర్తింపుకు కృషి

**- త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కృషి చేసిన వారిని స్వాతంత్ర్య యోధులుగా గుర్తింపు కల్పించే విధంగా కృషి చేస్తానని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు.భారత సురక్ష సమితి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి పౌర సన్మానం ఏర్పాటు చేశారు.జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎసిఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ 1975-77 కాలంలో దేశంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీని విధించిందన్నారు.ప్రతిపక్ష నాయకులను రాత్రికి రాత్రి అరెస్టు చేసి జైల్లో పెట్టారన్నారు. పత్రికలు, మీడియా సంస్థలపై ఉక్కుపాదం మోపి ప్రజాస్వామ్య గొంతు నులిమారని తెలిపారు.ఆ సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతోమంది యువకులు,విద్యార్థులు ఉద్యమించారని,కొంతమంది పోలీస్ కాల్పుల్లో కూడా మృతి చెందారన్నారు.ఆనాడు ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వారు ఆర్థికపరంగా ఆరోగ్య పరంగా ఇబ్బందుల్లో ఉన్నారని అలాంటి వారిని స్వాతంత్ర్య యోధులుగా గుర్తించి అన్ని రాయితీలు కల్పించే విదంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.ఉద్యమంలో తనతో పాటు కలిసి పని చేసిన వారు ఈ ప్రాంతంలో అనేకమంది ఉన్నారని తాను గవర్నర్‌గా కాకుండా ఒక ఆత్మీయుడిగా ఇక్కడికి వచ్చానని తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటిలో విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు వామపక్ష తీవ్రవాదులతో జరిగిన ఘర్షణతో తాను కత్తిపోట్లకు కూడా గురయ్యానని తెలిపారు.జగిత్యాల ప్రాంతంలో రామన్న,గోపన్న, జితేందర్‌రెడ్డి మదుసూదన్‌గౌడ్ తదితరులు వామపక్ష తీవ్రవాదులు అరాచకాలను ఎదిరించి వారిచేతుల్లో వీరమరణం



పొందారని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగాలు,బలిదానాల వల్లే ఈరోజు జాతీయవాదం దేశంలో బలపడిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తనపై నమ్మకంతో గవర్నర్‌ల అవకాశం కల్పించారనివారి నమ్మకాన్ని చేయకుండా కేంద్రానికి రాష్ట్రానికి మధ్య సమన్వయకర్తగా ఉంటానని తెలిపారు.భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎసిఎస్ రాజు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు,మహిళా సంఘాలచే పౌర సన్మానాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాసిపేట లింగయ్య,భారత సురక్ష సమితి రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌కుమార్ యాదవ్,రాష్ట్ర ఉపాద్యాక్షులు ఎసిఎస్ రాజు, ప్రధానకార్యదర్శి కృష్ణ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సత్యప్రకాష్, బిజెపి నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి,భూపతి రెడ్డి, అర్జున్‌రావు, సంపూర్ణ చారి,కాశీనాథం,సింగం గంగాధర్ పోచమల్లు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటయ్యేనా..?

**మొదటి పేజి తరువాయి..**

దానికంటే ముందు జిల్లా కేంద్రంలో సరైనా వసతులతో కూడిన భవనం కోసం అధికారులు అన్వేషన మొదలుపెట్టారు. కానీ జిల్లా కేంద్రంలో అనువైనా భవనం దొరకపోవడంతో, జిల్లా కేంద్రానికి అతి సమీపంగా ఉన్న కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని గుడ్ షేఫర్డ్ అనే ప్రైవేట్ పాఠశాల భవనాన్ని జిల్లా సహయక సాంఘిక సంక్షేమశాఖ అధికారి విజయలక్ష్మి పరిశీలించారు. సువిశాల భవనములతో పాటు ఖాళీ ప్రదేశం ఉండడంతో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే నిరుద్యోగులకు అనువైనదిగా గుర్తించారు. కానీ వీటి నిర్వహకులు హైదరాబాద్‌లో ఉంటారనీ, వీటిని కిరాయిలకు ఇవ్వరని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికి ఈ ప్రాంత నిరుద్యోగ యువకులు అనువైనా భవనం దొరకడంతో అధికారులు అందులోనే నిర్వహణ చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. రెండు మూడు రోజుల్లో భవనం ఏర్పాటు చేసి, మరో నెల మాసంలో నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చేలా అందుబాటులోకి తీసుకవచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విజయలక్ష్మి తెలిపారు. ఈ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో మొత్తం 100 మందికి శిక్షణ ఇవ్వనుండగా, అందులో 55 మంది యువకులు, 45 మంది యవతులకు శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను కూడా జిల్లాలోని ఆయా మండలాల్లో పరిశీలన చేసినప్పటికి, ఈ భవనం మాదిరిగా లేవని, అధికారులు చెబుతున్నప్పటికి, ధర్మారం గ్రామంలోనే అనువైన భవనతంతో పాటు రోడ్డు సౌకర్యంతో పాటు బస్సు, ప్రైవేట్ వాహనాల సరఫరా ఎక్కువగానే ఉంటాయి. నిరుద్యోగులకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది. జిల్లా కేంద్రానికి సమీప దూరంలో ఉండే ధర్మారం గ్రామంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు అయ్యేనా అనే ఆసక్తిగా గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. కాగా గుడ్ షెఫర్డ్ పాఠశాల భవనం ఎస్సీ స్టడీ సర్కిల్ కోసం కిరాయి ఇచ్చేలా తన వంతు కృషి చేస్తానని మాజీ సర్పంచ్ గున్నాల అరుణ హామీ ఇచ్చారు. ధర్మారంలో ఎస్సీస్టడీ సర్కిల్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.



కరీంనగర్ వార్త

# మత్తు పదార్థాల రవాణా వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రాథమిక స్థాయిలోనే నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.శుక్రవారం రోజున కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎస్పీతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని యువత డ్రగ్స్ బారిన పడకుండా అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యంతో,ముందస్తు చర్యలు చేపట్టాలని,ప్రతి పాఠశాల,కళాశాలల్లో అంటిడ్రగ్ కమిటీలను ఏర్పాటుచేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకంపై ఉక్కుపాదం మోపాలని,సంబందిత శాఖల అధికారులు తక్షణ తనిఖీలు చేపట్టాలని,గంజాయి సరఫరా,వినియోగించే వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు.మత్తు పదార్థాల్లో తయారు చేసిన చాక్లెట్స్ చిన్నారులు తినడం వంటి వార్తలు రావడం జరిగిందని,అలాంటి వాటిని గుర్తించాలని,పోలీస్ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు.ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని,జిల్లా సరిహద్దు ప్రాంతాలైన ఆదిలాబాద్,నిర్మల్,ఉట్నూర్,ఇంద్రవెల్లి వంటి ప్రాంతాల నుండి వచ్చే ఆస్కారం ఉంటుందని సంచారం ఉందని తెలిపారు.వివిధ మార్గాలు,పెద్ద వాహనాల్లో రవాణా చేసే అవకాశం ఉందని,వాటిని నిశిత పరిశీలన చేయాలని అన్నారు.వినియోగదారులను పట్టుకుంటే సరఫరా దారులు తెలుస్తుందని అన్నారు.కొద్ది మోతాదులో మొదట తీసుకొని వాటికి బానిసలుగా మారడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ ఎక్సైజ్,రవాణా,వ్యవసాయం,అటవీ శాఖ,తదితర డిపార్ట్మెంట్‌ల అధికారులు సమిష్టిగా రైడింగ్ చేయాలని అన్నారు.అందరి సహకారంతోనే కంట్రోల్ చేయాలని కోరారు.అంతకుముందు వివిధ స్థల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఆయా అధికారులు వివరించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు,డిఎస్పీ వెంకటేశ్వరరావు,ఆర్డీవోలు రాజేశ్వర్,మధు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## విద్యహక్కుపై.. పోరుకు ఢిల్లీకి బయలుదేరిన డిటిఎఫ్ నాయకులు




**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ విద్యవిధానాన్ని నిరసిస్తూ దేశ రాజధానిలో నేడు జంతర్‌మంతర్ వద్ద అఖిల భారత విద్య హక్కు పోరు ఆధ్వర్యంలో జరపతలపెట్టిన ధర్నాలో పాల్గొనేందుకు కరీంనగర్ జిల్లాకు చెందిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్)కు చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు రాష్ట్ర డిటిఎఫ్ ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఎం రఘుశంకర్‌రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కాల ఈశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో 46మంది డిటిఎఫ్ సంఘానికి చెందిన ఉపాధ్యాయులు శుక్రవారం ఢిల్లీకి రైలులో బయలుదేరి వెళ్లారు. కేం ద్ర ప్రభుత్వం 2020 నుండి అమలుపరుస్తున్న జాతీయ విద్య విధానాన్ని డెమొక్రటిక్ టీచర్స్ ఫేడరేషన్ తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా పూర్తి ప్రభుత్వ రంగంలో కొనసాగించవల్సిన విద్యారంగాన్ని ప్రైవేటీకరిస్తూ, కాషాయమయంలా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని డిటిఎఫ్ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర నాయకులు పల్కాల ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మ్యానిఫెస్టోలో అట్టడుగు పేద వర్గాలకు కార్పోరేట్ విద్యను ప్రభుత్వస్థాయిలో అందించలేకపోతున్నదని, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న జాతీయ విద్య వ్యతిరేక విధానాల వల్ల ప్రైవేట్‌రంగంలో కార్పోరేట్ స్థాయి సంస్థలు ప్రభుత్వాలకే సవాల్ విసిరేస్థాయికి వచ్చాయని, దాని మూలంగా అన్ని వర్గాలు దిగువ స్థాయి పేద వర్గాలకు ఉన్నత విద్య లభించడంలేదని ఈశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పేద, మద్యతరగతి అట్టడుగు వర్గాల ప్రజలు రెండు రంగాలలో ఆర్థికంగా చితికిపోయి, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఈశ్వర్‌రెడ్డి అన్నారు. విద్యరంగం, వైద్యరంగాన్ని అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా అందించేవిధంగా చట్టాన్ని తీసుకురావాలని ఈశ్వర్‌రెడ్డి డిమాండ్ చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైన విద్యరంగ నిపుణులతో శాస్త్రీయకోణంలో సమలోచనలు చేసి, నిర్దిష్టమైన జాతీయ విద్యవిధనాన్ని రూపొందించాలని ఆయన అన్నారు. ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన డిటిఎఫ్ నాయకులలో జిల్లా ఉపాధ్యక్షులు ఆవాల నరహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి తిరుపతి, జిల్లా కార్యదర్శి ఎబూషి శ్రీనివాస్, రాం కిరణ్, రాం మోహన్, సుదర్శన్‌రెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

## చెల్పూర్ మేజర్ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్‌గా.. తహసిల్దార్ విజయ్‌కుమార్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని 19 గ్రామ పంచాయితీలలో అతిపెద్ద మేజర్ గ్రామపంచాయితీ అయిన చెల్పూర్ స్పెషల్ ఆఫీసర్‌గా హుజురాబాద్ తహసిల్దార్ డి విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ గ్రామా పెద్దలతో మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ పరంగా జరిగే అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగుతాయని, గ్రామంలోని అన్ని వార్డుల పరిధిలో మౌళిక సదుపాయాలైన నిరంతర విద్యుత్, తాగునీరు, సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుత వేసవిలో విద్యుత్‌కు, తాగునీటికి ప్రాధాన్యతనిస్తామన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పరంగా ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహసిల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని గ్రామాలలో బాధ్యతలు స్వీకరించిన అధికారులు వీరే.. బొత్తలపల్లి పంచాయితీ అధికారిగా యం వంశీకృష్ణ, చిన్న పాపయ్యపల్లి గ్రామానికి ఎ తిరుపతమ్మ, ధర్మారాజుపల్లి గ్రామానికి యం వంశీకృష్ణ, జూపాక గ్రామానికి ఎల్ వీరేశం, కందుగుల గ్రామానికి టి జయశ్రీ, కనుకుల గిద్దె గ్రామానికి అయిలయ్య, కాట్రపల్లి గ్రామానికి సిహెచ్ సునీల్‌కుమార్, మాందాడిపల్లి గ్రామానికి టి జయశ్రీ, పెద్దపాపయ్యపల్లి గ్రామానికి ఎం సమ్మయ్య, పోతిరెడ్డిపేట గ్రామానికి కె రమాదేవి, రాజపల్లి గ్రామానికి వి సురేందర్, రాంపూర్ గ్రామానికి సిహెచ్ సునీల్‌కుమార్, రంగాపూర్ గ్రామానికి కె జీవన్‌రెడ్డి, శాలపల్లి (ఇందిరానగర్) గ్రామానికి కె శ్రీనివాస్, సింగాపూర్ గ్రామానికి పి రవీందర్, సిర్సపల్లి గ్రామానికి వి సురేందర్, తుమ్మనపల్లి గ్రామానికి సిహెచ్ శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్రావ్‌పల్లి గ్రామానికి కె రాజులు ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు నుండి గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన షురువైంది.

## ఎల్లవేళలా ప్రజా సేవలో ఉంటాను.. మాజీ సర్పంచ్ కుమార్



**వీణవంక, ప్రభాత వార్త:** పదవిలో ఉన్న లేకపోయినా ఎల్లవేళలా వీణవంక ప్రజల కోసం పనిచేస్తానని తాజా, మాజీ సర్పంచ్ నీల కుమార్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో తాజా, మాజీ సర్పంచ్ కుమార్ తో పాటు పంచాయతీ పాలకవర్గం పదవికాలం పూర్తికావడంతో వారు గ్రామాభివృద్ధికి చేసిన గాను వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఎంపిడివో కె. శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు, గ్రామస్థులు వారిని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపిపి మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గం ఐక్యతతో ఉండి, అప్పటి ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో సహకారంతో అభివృద్ధి జరిగిందని కొనియాడారు. వీడ్కోలు పొందిన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించిన వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవూఫ్, ఉప సర్పంచ్ భాను చందర్, వార్డు సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అవగాహన సదస్సు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మహిళలకు మహాసభ, ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఎడిఎంసి మల్లీశ్వరి, మారపెల్లి భిక్షపతి, శ్రీపతి నరేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. మహిళా సంఘాల సమస్యలపై వారికి వచ్చే రుణాలపై అడిగి, సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు రవీందర్, పోచం, తరంగిణి, సిఎల్‌ఆర్‌పిలు జ్యోతి, మంజుల, టిఎల్‌ఎఫ్ అర్పిలు సరళ, బిఎల్‌ఓ షాహిన్, ఆశ కార్యకర్త శ్రీలత, ఆర్‌పిలు దేవేంద్ర, రజిత, అబేదాబాను, రజిత, విజయలక్ష్మి, లతతో పాటు మహిళా సంఘాల సభ్యులు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ప్రత్యేధికారుల నియామకం..
## వీణవంక ప్రత్యేకాధికారిగా ఎంపిడివో బాధ్యతలు స్వీకరణ

వీణవంక, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులతో పాటు పాలకవర్గం పదవికాలం పూర్తి కావడంతో ప్రజా సేవలందించేందుకు గ్రామ కార్యదర్శులకు తోడుగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా అధికారుల సమన్వయంతో మండల పరిధిలో విధులు నిర్వర్తించే గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించింది. మండలంలోని 26 గ్రామాలకు గాను 13 మందిని నియమించింది. అందులో భాగంగా వీణవంక ప్రత్యేకాధికారిగా ఎంపిడివో బాధ్యతలు చేపట్టారు. ఆయనను వైస్ ఎంపిపితో పాటు మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు.



## హౌసింగ్ బోర్డ్ లో అక్రమ నిర్మాణాలను తనిఖీ చేసిన హౌసింగ్ బోర్డు అధికారులు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డులో గల హౌసింగ్ బోర్డు కాలనీలోని 688 సర్వే నంబర్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలతో పాటు అక్రమణకు గురైన స్థలాన్ని శుక్రవారం వరంగల్ హౌసింగ్ బోర్డ్ అధికారులు సందర్శించి తనిఖీ చేశారు. హౌసింగ్ బోర్డ్ రైల్వే ట్రాక్ సమీపంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన స్థలంలో మున్సిపల్ అధికారులు పెట్టించిన బోర్డును తొలగించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పలు ప్రాంతాలు, రోడ్డు కబ్జాకు గురైనట్లు అధికారులు నిర్ధారించినట్లు తెలిసింది. హౌసింగ్ బోర్డ్ కాలనీలో హౌసింగ్ బోర్డుకు సంబంధించిన స్థలం ఉండగా ఆ స్థలం తమదే అంటూ మున్సిపల్ అధికారులు పాతిపెట్టిన బోర్డులను తొలగించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ అధికారి రవి ప్రసాద్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ మొత్తం స్థలం 11 ఎకరాల 36 గుంటలు ఉందని, ఇందులో మున్సిపల్ పాలకవర్గానికి ఎకరం ఆరు గుంటల స్థలాన్ని అప్పగించడం జరిగిందన్నారు. ఎంఐజి గృహాలకు 24, ఎల్ఐజి ఒకటికి 111, ఎల్ఐజి రెండుకి 38గా స్థలాలను రోడ్డు, డ్రైనేజీలతో కలిపి కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డులో ఉన్న స్థలంలో కొంతమంది ఆక్రమించుకుని గృహాలు నిర్మించుకున్నారని, వాటి వివరాలను మొత్తం సేకరించి నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అప్పగిస్తామని, ఆ తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని అన్నారు. మున్సిపల్ కి కేటాయించిన స్థలంలో పలు చోట్ల అక్రమనకు గురైందని, అయినప్పటికి వారు పట్టించుకోలేదని వెల్లడించారు. హౌసింగ్ బోర్డ్ స్థలంలో ఎవరైనా అక్రమణకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని డిప్యూటి ఈఈ రవి ప్రసాద్ తెలిపారు. వరంగల్ హౌసింగ్ బోర్డ్ డిప్యూటి ఈఈ రవి ప్రసాద్, ఏఈ పృథ్వీరాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** గ్రామ సర్పంచులు పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. ఎంపిడివో, తహశీల్దార్, ఎంపివో, డిటి, ఆర్ఐ, ఇంజనీర్లు, వెటర్నరీ అధికారులతో పాటు ఇతర గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించింది. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో పదేళ్ళ తర్వాత గ్రామాల్లో మళ్ళీ ప్రత్యేక అధికారుల పాలన షురూ అయింది. జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మికుంట మండలంలో 20 గ్రామాలు ఉండగా ఒక్కో గ్రామానికి మండల స్థాయి అధికారులను నియమించారు. అంకుషాపూర్, కోరపల్లి గ్రామాలకు తహశీల్దార్ రజని, బిజిగిరి షరీఫ్, నాగంపేట గ్రామాలకు డిప్యూటి తహశీల్దార్ నీలం శ్రీనివాస్, గండ్రపల్లి గ్రామానికి స్టాటికల్ అధికారి హైమవతి, జగ్గయ్యపల్లి గ్రామానికి మండల పరిషత్ సూపరిండెంట్ శైలజా దేవి, మాచనపల్లి గ్రామానికి పిఆర్ ఏఈఈ శ్రీకాంత్, మడిపల్లి, నాగారం గ్రామాలకు ఎంపిడివో కల్పన, నగరం, పాపయ్యపల్లి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివ ప్రసాద్, పాపక్కపల్లి గ్రామానికి ఇరిగేషన్ ఏఈ నవీన్ కుమార్, పెద్దంపల్లి, విలాసాగర్ గ్రామాలకు ఏఈఈ నాగరాజు, సైదాబాద్, శంభునిపల్లి గ్రామాలకు వెటర్నరీ అధికారి ప్లవన్ మజుందార్, శాయంపేట, తనుగుల గ్రామాలకు ఎంపివో సతీష్ కుమార్, వావిలాల, వెంకటేశ్వరపల్లి గ్రామాలకు వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డిలను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామానికి జమ్మికుంట తహశీల్దార్ రజని శుక్రవారం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆ గ్రామ మాజీ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, మాజీ పాలకవర్గం సభ్యులు తహశీల్దార్‌ను శాలువాతో సత్కరించారు.

# పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ఎల్లారెడ్డిపేట మండలంలోని గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్‌లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్లారెడ్డిపేట, నారాయణపూర్ గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపిడిఓ చిరంజీవిని, అల్మాస్‌పూర్, గుంటపల్లి, చెరువు తండా గ్రామ పంచాయతీలకు తహశీల్దార్ బి.రామచందర్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా అగ్రహారం, హరిదాస్ నగర్‌లకు మిషన్ భగీరథ ఎఇ ఎంబిపి వినయ్‌ని, దుమాల, అక్కపల్లికి పంచాయతీ రాజ్ డిఈఈ పి.శ్రీనివాస్‌ను, బాకూర్‌పల్లి, దేవునిగుడ్డ తండాకు ఇరిగేషన్ ఎఇ ఐబి ఎస్.భాస్కర్ రెడ్డిని, బండలింగంపల్లి, సింగారంకు జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం.రాందాస్‌ను, బొప్పాపూర్, కోరుట్లపేటకు, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ ఎఇ ఎస్.సంతోష్‌ను, బుగ్గ రాజేశ్వర తండాకు, కిష్టు నాయక్ తండాకు పంచాయతీ రాజ్ ఎఈ మల్లికార్జున్‌ను, రాచర్ల, గొల్లపల్లి, రాజన్నపేటకు డిప్యూటీ తహశీల్దార్ జయంత్‌ను, గుండారం, తిమ్మాపూర్‌కు ఎంపిఓ వజీర్ హైమద్‌ను, రాగట్లపల్లికి పంచాయతీ రాజ్ ఎఈ మంజూల బ్రాంగ్వినిని, పోతిరెడ్డివల్లి, వెంకటాపూర్‌కు వ్యవసాయాధికారి భూమిరెడ్డి స్పెషల్ ఆఫీసర్లుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు పేర్కొన్నారు.





# పెద్దపల్లి వార్త

## జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బంద సదానందం కుమారుడు కల్యాణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పి, దీవించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెల్కల జితేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, యూత్ అధ్యక్షులు నెత్తెట్ల కిరణ్, మాజీ ఎంపిటిసిలు నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య, బంద సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు చెల్కల ఓదెలు, చెల్కల కిషన్, బత్తుల రాజయ్య, సంగెం వెంకట్రాజం, జంగిటి తిరుపతి, చెల్కల నరేందర్, బంద రామకృష్ణ, బైరి రాజు తదితరులున్నారు.

## రహదారి భద్రత మనందరి బాధ్యత



ముస్తాబాద్, ప్రభాతవార్త.

రహదారి భద్రత మనందరి బాధ్యతని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ముస్తాబాద్ జూనియర్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతపై శుక్రవారం అవగాహన నిర్వహించారు. రహదారి భద్రతపై విద్యార్థినీ, విద్యార్థులతో ఎస్ఐ ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు. బైక్‌పై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్‌ను గమనిస్తూ నెమ్మదిగా రోడ్డు దాటాలని, మొక్కై వంగనిది మానై వంగున అన్నట్లుగా చిన్నప్పటి నుంచి ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై వెళితే ఎలాంటి ప్రమాదాలు జరగవని సూచించారు. ఎక్కువ వేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని అన్నారు.

## బిజెపి మండల స్థాయి సమావేశం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

బిజెపి ముస్తాబాద్ మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు మేరుగు అంజా గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శక్తి కేంద్ర ఇన్‌ఛార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మేరుగు అంజా గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టబోయే కార్యాచరణ గురించి చర్చించి, పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాలని అన్నారు. అనంతరం మండల అధ్యక్షున్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. తదనంతరం అయోధ్య రామ మందిరం ఫొటో ఫ్రేమ్‌ను ఆవిష్కరించి, నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి సౌల్ల క్రాంతి, పిఎసిఎస్ డైరెక్టర్ గిరిధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గోపి, తిరుపతి, రమేష్, బిజెవైఎం మండల అధ్యక్షులు కుడుకల జనార్ధన్, కిసాన్ మోర్చ అధ్యక్షులు వరి వెంకటేష్, ఓబిసి



అధ్యక్షులు మల్లేశం, మహిళా మోర్చ అధ్యక్షురాలు కమిటీకరి పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి బాధ నరేష్, సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, శంకర్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, బిజెవైఎం నాయకులు కల్యాణ్, మద్దికుంట రమేష్, మీస స్వామి, దీటి సత్తయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థినీలు ఎంపిక



పెద్దపల్లి, ప్రభాతవార్త.

జనవరి 14న గోదావరిఖనిలోని డిగ్రీ, పీజీ కళాశాలలో జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 3, 4న మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు ఫర్వా శ్రేష్ట ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలియజేశారు. కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థులను అభినందించారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఇన్ఫోసిస్ కంపెనీ సందర్శన




పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ అకాడమీ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల యొక్క విద్యార్థులు ఇన్ఫోసిస్ కంపెనీ ఆహ్వానం మేరకు సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ యొక్క సందేహాలను కంపెనీ యొక్క అనుభవజ్ఞులైన ఉద్యోగులచే నివృత్తి చేసుకున్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ కంపెనీ, టాస్క్ వారికి కృతజ ఒతలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఎ.నవత మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి ఇండస్ట్రీ సందర్శనల వలన తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ప్రతి సంవత్సరం వివిధ రంగాలకు సంబంధించిన కంపెనీలను సందర్శిస్తూ తమ యొక్క ప్రాక్టికల్ అవగాహనను పెంపొందించుకుంటున్నారని తెలియజేశారు. ఇందులో భాగంగా అకౌంట్స్ అధికారి పి.పవన్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, విభాగపు అధిపతులు బూర్ల శ్రీనివాస్, అడిచర్ల రమేష్, వంశీరాజ్, నికిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలక వర్గానికి సన్మానం



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్లబొప్పాపూర్ తాజా మాజీ గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని బొప్పాపూర్ ఫ్యాక్స్ డైరెక్టర్ ల్యాగల సతీష్ శుక్రవారం ఆత్మీయంగా సత్కరించారు. తాజా మాజీ సర్పంచ్ కొండపురం బాల్ రెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ వంగ హేమలతతోపాటు తాజా మాజీ వార్డు సభ్యులను, కో ఆప్షన్ మెంబర్స్‌ను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కొండపురం బాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని, పారిశుద్ధ్య కార్మికులను కూడా సత్కరించారు.

## మార్చి 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తు గడువు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ (రెన్యూవల్/ఫ్రెష్) స్కాలర్షిప్‌ల దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడగించటం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ స్కాలర్షిప్‌లు పొందుటకు వీలుగా విద్యార్థుల వివరాలను వారి దరఖాస్తులలో సరిగా పరిశీలించి, ఆన్లైన్ వెబ్‌సైట్‌లో పొందు పరచాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో కోరారు.


## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి: ఊట్ల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ట్రైనింగ్ సభ్యులు ఊట్ల వరప్రసాద్ హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి విధేయులుగా పని చేస్తున్నామని, తనకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఇవ్వాలని కోరారు.

## నేడు మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసం




సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతపై కౌన్సిలర్లు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసం అందజేయగా, ఈ నెల 3న అవిశ్వాసంపై సమావేశం నిర్వహించాలని కలెక్టర్ పెద్దపల్లి ఆర్డీఓకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 11గంటలకు చైర్ పర్సన్‌పై అవిశ్వాసం మెజారిటీ సభ్యులతో బల నిరూపణ జరగనుంది. రెండవ వార్డు కౌన్సెలర్ గాజుల లక్ష్మి రాజమల్లు మున్సిపల్ చైర్ పర్సన్ పదవీని దక్కించుకునేందుకు తనకు మద్ధతునిస్తున్న కౌన్సెలర్లతో ఇప్పటికే క్యాంప్‌కు బయలు దేరి వెళ్లారు.

## వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారించాలి

అదనపు కలెక్టర్ దివాకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికలతో నీటిని ఇంటింటికీ సరఫరా అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ అన్నారు. ఐడివోసిలో శుక్రవారం సమావేశ మందిరంలో నీటి సరఫరా, మిషన్ భగీరథ, మండల పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎండాకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ త్రాగునీరు నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు సంబంధిత మిషన్ భగీరథ అధికారులను సంప్రదించాలని నీటి సరఫరాలో ఇబ్బందులను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపివోలు మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన అద్వైత్, అభినవ్ సాయి, ప్రీతం స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయస్థాయి స్పీడ్ స్కేటింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, బ్రాంజ్ మెడల్ సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్‌లో మర్యాదపూర్వకంగా కలువగా క్రీడాకారులను సత్కరించి, అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా.విజయ్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, పిట్ట ధర్మరాజు, బొడ్ల జగదీష్, అవారీ శివకేసరిబాబు, తోట మల్లికార్జున్, డిషజగన్, కూతురు రాజేష్, హాస్పిటల్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

-దొంతం చంద్రశేఖర్ రెడ్డి

చింతపల్లి ప్రభాతవార్త:

ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పట్టభద్రుల ఓటు ఉన్నా కూడా ప్రతి ఒక్కరు తిరిగి ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేస్తూ ఫిబ్రవరి 6వ తేదీని చివరి తేదీగా ప్రకటించారని తెలిపారు. కావున ప్రతి ఒక్క పట్టభద్రులు ఓటు నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోని తెలంగాణ అభివృద్ధి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వంతోని తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. నారాయణగౌడ్ మున్సిపల్ అవిశ్వాసంలో పాల్గొని ఓటు వేసి పత్రిక సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం అప్పులు పాలతో పాటుఎంతో వెనుక బడి పోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణగౌడ్, ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను కలిసిన ఆర్పిలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆర్‌పిలకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇప్పించుట, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌పిల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలి

-ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు, శుక్రవారం నాడు మండలంలో భారత్ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో, ఆదర్శపాఠశాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమన్నికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో భోజన వసతి కల్పించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్, పిఏపల్లి మండల అధ్యక్షులు బుషరాజు రాము, కార్యదర్శి దున్న రవి, ఈసం అనిల్, ఎన్.మహేష్, అర్జున్, రాకేష్, పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో అంధుల పాటల కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 2:** హాలియాలోని కృష్ణవేణి పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన ఇట్రాడ్ సోచ్ సంస్థ అధ్వర్యంలో శుక్రవారం అంధు ల పాటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంధులు పాడిన అద్భుతమైన పాటలు విద్యార్థులను అలరించాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని ప్రతిభకు వైకల్యం అడ్డురాదని విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదవికి మాత్రమే విరమణ, ప్రజాసేవకు కాదు

-కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

చింతపల్లి ప్రభాతవార్త:



దేశాన్ని ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచుల పాత్ర ఎనలేనిదని, ప్రస్తుతం పదవి కాలం ముగిసిన, మీ పదవికి మాత్రమే విరమణ, ప్రజాసేవకు కాదని, ముందు ముందు ఉన్నత పదవులు అవరోధించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సేవ చేసిన సర్పంచ్‌లకు, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించిందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధికంగా ఎంపిక అయినవి, అంటే సర్పంచ్‌ల కృషి, పట్టుదల సమర్థవంతమైన పాలన దీనికి కారణమని ఆమె అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠదామలు నెలకొల్పడంలో, దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచ్‌ల పాత్ర ఎనలేనిదని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పదవి కాలం ముగిసిన, మీ పదవికి మాత్రమే విరమణ, ప్రజాసేవకు కాదని, ముందు ముందు ఉన్నత పదవులు అవరోధించాలని కోరుకుంటున్నాని ఆమె అన్నారు.

## బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

-ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు


చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీలు ఈద్గా వద్ద వేసిన సీసీ రోడ్డును పరిశీలించి, దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలునాయక్‌కి మంత్రి పదవి రావాలని చింతపల్లి ముస్లిం, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి 3 దశాబ్దాలుగా సేవలందిస్తూ, రెండు మార్లు శాసనసభ్యుడిగా లక్షలాది మంది ప్రజల, వేలాది మంది కార్యకర్తలకు భరోసగా ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కి మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం: శివర్ల రమేష్

చింతపల్లి ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ కళ్యాణ్ నాయక్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ పాల్గొని వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కళ్యాణ్ నాయక్ 2019 శాసనసభ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. వారికి ఈ పదవి బాధ్యతలు రావడం సంతోషకరమని రమేష్ అన్నారు. వారి వెంట కుర్మపల్లి ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత, పోలపల్లి రాంనగర్ మాజీ సర్పంచ్ కాసోజి బ్రహ్మాచారి, సందుపట్ల రాజేశ్, గాదరి జంగయ్య, సుమన్ నాయక్, గొడ్డటి మధు, బజారు మహేష్, గోవిందరాజు, లక్ష్మణ్ సాగర్, గడ్డి మహేందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశం విజయవంతం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 6న ఉదయం 11గంటలకు ఎన్టీపీసీలోని లక్ష్మి నరసింహ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. గోదావరి ఖని చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో పార్లమెంట్ సన్నా హక సమావేశాలు నిర్వహించడం జరుగు తుందని, అందులో భాగంగా రామగుండం నియోజక వర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశం ఈనెల 6న ఎన్టీపీసీలోని లక్ష్మి నర్సింహ గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. నియోజక వర్గంలోని గ్రామ, పట్టణ,



డివిజన్ల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఎంపిటిసిలు, జడ్పి టిసి, మహిళా, మైనారిటీ, విద్యార్థి, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సమావేశం విజయవంతానికి కృషి చేయాలని కోరారు. బాధ్యతలలో భాగస్వామ్యం కోసం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించ నున్నామని అన్నారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గత పదేళ్ల పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అన్నారు. తన అయిదేళ్ల పదవీ కాలంలో డిఎంఎఫ్‌టి, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, సిఎం ప్లాన్ గ్రాంట్ నిధులతో రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చా నని అన్నారు. తన హయాంలో ప్రారంభించిన రోడ్లు, భవనాలను మళ్లీ ప్రారంభించడం సరికాదని, పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కు సూచించారు. తన హయాంలో అభివృద్ధి ఏమీ జరగలేదని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంఓల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయా రెడ్డి, బిఆర్ఎస్ కార్పొరేటర్లు పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు గోపు అయిలయ్య యాదవ్, మెతుకు దేవరాజ్, అచ్చ వేణు, నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జాహెద్ పాసా, చల్లగురుగుల మొగిలి, చల్ల రవీందర్ రెడ్డి, మొహిద్ సన్నీ, నిట్టూరి రాజు, శ్రావణ్, స్వప్న, జడ్సన్ రాజు, తోకల రమేష్, గఫూర్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

# స్థానికుడైన తనకు ఎంపీ టికెట్ కేటాయించాలి

## – గాంధీ భవన్‌లో పెర్క శ్యాం దరఖాస్తు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట ఎస్సీ నియోజక వర్గం నుంచి స్థానికున్నైన తనకు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని పెర్క శ్యాం అధిష్టానాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేశారు. తను విద్యార్థి దశ నుంచి గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని, అదేవిధంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శిగా 2008 నుంచి 2009 వరకు కొనసాగగా, 2016 నుంచి 2018 వరకు టిపిసిసి సంయుక్త కార్యదర్శిగా, 2019 నుంచి రాష్ట్ర కార్యదర్శిగా, అలాగే రాహుల్ గాంధీ యువసేన రాష్ట్ర అధ్యక్షునిగా, ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన తన అభ్యర్థిత్వానికి పార్లమెంట్ నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా ప్రాంత ప్రజల సమస్యల పట్ల అనేక సార్లు పోరాటం చేశానని పెర్క శ్యాం



పేర్కొన్నారు. స్థానికుడైన తనకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజా సేవ చేసే అవకాశం లభించడం అదృష్టం

చందుర్తి, ప్రభాతవార్త.



ఐదు సంవత్సరాల పాటు ప్రజా సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ అన్నారు. సర్పంచ్ బాధ్యతలను ప్రత్యేక అధికారి ఎంపిడిఓ రవీందర్‌కు శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్‌తోపాటు గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ సిబ్బందిని శుక్రవారం సన్మానించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ రవీందర్‌ను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమలత శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు చందుర్తి గ్రామ ప్రజలకు సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఐదు సంవత్సరాల పాటు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామంలో సేవలందించిన గ్రామ స్థాయి ఉద్యోగులను, గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ కిరణ్ కుమార్, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎంపిఓ ప్రదీప్, వ్యవసాయాధికారి దుర్గారాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వీణాధరిలో 10వ తరగతి పిల్లలకు ఆశీర్వాదం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థు లకు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఆశీర్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీబాష్యం నవ్యకుమార్ విద్యార్థులను వేదమంత్రలతో ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయలను గౌరవించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా, ఇష్టంగా చదువుకున్నప్పుడే విజయం బానిస అవుతుందని అన్నారు. గురువులను పెద్దలను గౌరవించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల భయాన్ని వీడి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మదుసుదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# విశ్వహిందూ పరిషత్ అద్యక్షునిగా పడకంటి క్రిష్ణ

చొప్పదండి ప్రభాతవార్త:

మండల విశ్వహిందూ పరిషత్ అద్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన పడకంటి క్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో సమావేశం నిర్వహించగా ముఖ్య అథితిగా జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ ఆద్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా దండె లింగన్న, కటుకం మహేష్, ఉపాధ్యాక్షులుగా సిరిపురం శ్రీనివాస్, సిరిపురం మొండయ్య, సహయకార్యదర్శులుగా మొలుమురి రమేష్, కోశాధికారిగా దండే మహేష్, సత్సంగ్ ప్రముఖులుగా దూస రాము, పొన్నాల తిరుపతి, మాతృశక్తి ఇంచార్జీగా దండె లావణ్య, సహ్ ఇంచార్జీగా దూస లావణ్య, జల్దాగీత, దండె జమున, దుర్గవాహిని ఇంచార్జీగా తుమ్మ స్వాతి, తాటికొండ స్వప్న, గోరక్ష ప్రముఖ్‌గా చల్లా అనూష్ తదితరులు నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో మొలుమురి రమేష్, మంచికట్లమల్లేశం, సిరిపురం భాస్కర్, మారంపల్లి నాగభూషణం, జిట్టకుమార్, తదితరులు పాల్గోన్నారు.



# గ్రామ పంచాయతీలో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.



సర్పంచ్‌ల పదవీ కాలం గురువారంతో ముగియగా, శుక్రవారం ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి మండలం బండపల్లి, కిష్టంపేట గ్రామాల్లో తహశీల్దార్ శ్రీనివాస్ ప్రత్యేకాధికారి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ దీపాలు, పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పంచాయతీ కార్యదర్శితో ముందుకు వెళ్తామని అన్నారు. అలాగే చందుర్తి, రామన్నపేట గ్రామాల్లో ఎంపిడిఓ రవీందర్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మిగతా గ్రామాల్లో వ్యవసాయాధికారి, ఎంపిఓ, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

# రాష్ట్ర విద్యా,వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

-టీపీటీఎఫ్ ద్వితీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

-ఎంఈవో దూస రఘుపతి

<u>కోనరావుపేట,ప్రభాతవార్త:</u>

రాష్ట్ర విద్యా,వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఎంఈవో దూస రఘుపతి కోరారు. శుక్రవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో ఖమ్మంలో ఈ నెల 11,12లలో నిర్వహించే మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతాయని, వాటిలో పాల్గొనడం వల్ల ఉపాధ్యా యులకు మరిన్ని విషయాల నేర్చుకునే ఆవకాశం ఉందన్నారు. ఉపాధ్యా యులుగా తాము ఉన్న సమయంలో కూడా ఇలాంటి సభలకు హాజరు అయ్యేవారమన్నారు. అనంతరం టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు నూగూరి దేవేందర్ మాట్లాడుతూ మహాసభలకు పెద్ద ఎత్తున



ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. విద్యారంగంలో నెలకొన్న అనే సమస్యల పరిష్కార మార్గం సభలో లభిస్తుందన్నారు. వాటి ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వానికి గట్టిగా వినిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎల్లయ్య, ఉపాధ్యక్షులు నరేందర్, శ్రీపతి శ్రీనివాస్,జిందం అశోక్,రవీంద్రబాబు, సిరిగిరి రవీందర్,అస్మాబేగం, కమల్‌నయన్,రమాదేవిలు ఉన్నారు.

# రోడ్డు భద్రత పట్ల విద్యార్థులు అవగహన పెంపొందించుకోవాలి..

-మోడల్ పాఠశాలలో విద్యార్థులు అవగహన కార్యక్రమం

-విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన ఎస్పై డి.అంజనేయులు

<u>కోనరావుపేట,ప్రభాతవార్త:</u>

విద్యార్థులు రోడ్డు భద్రత పట్ట అవగహన పెంపొందించుకోవాలని ఎస్పై డి.అంజనేయులు తెలిపారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో మోడల్ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్పై డి.అంజనేయులు మాట్లాడుతూ మైనర్‌లు వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ వాహన లైసెన్స్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లు కల్గి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదంలో కుటుంబ పెద్ద కోల్పొతే, ఆ కుటుంబం



రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే రోడ్ద భద్రత పట్ల అవగహన కల్గి ఉంటే ప్రమాదాలను నివారంచివచ్చున్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రలకు సైతం రోడ్డు భద్రతల పట్ల అవగహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులచే రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్‌తో పాటు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు ఉన్నారు.

# గుండ్లపల్లి సర్పంచ్ పాలకవర్గానికి ఘన సన్మానం



<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ పులుగు తిరుపతి రెడ్డి అలాగే పాలకవర్గం సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులుగు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... గ్రామంలో ముఖ్యంగా రైతు వేదిక భవనాన్ని, సిసి రోడ్లు, స్మశాన వాటిక సెగ్రిగేషన్ షెడ్డు, డంపింగ్ యార్డ్ మొదలగు అభివృద్ధి పనులు చేశామని, అలాగే గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికాలం ముగిసిన కానీ ప్రజలకు అందరికి అందుబాటులో ఉండి సేవలందిస్తామని వారన్నారు. అనంతరం సర్పంచ్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. గుండ్లపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఏఈఓ సతీష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆరెల్లి సరోజన మొండయ్య, ఉప సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కాలువ సంధ్య, కొల్లూరి దివ్య, మెతుకు ప్రతాప్, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే దేవేందర్, ఏఈవో సతీష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మీనా, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఎస్ఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్, నారాయణరెడ్డి, వీరబ్రహ్మం, సమ్మయ్య, రంజీత్ తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత కూరగాయల విత్తనాల పంపిణి

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>



పట్టణంలోని 1వ వార్డులో గల తొగరుమామిడికుంటలో స్పూర్తి సేవాసదన్ సహకారంతో ఆరోగ్య పర్యవరణపరీరక్షణ సదస్సును నిర్వహించగా ఉచిత కూరగాయల విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్ మాట్లాడుతూ పూర్తి సేవాసదన్ అందిస్తున్న సేవలు సమాజానికి స్పూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆవిఘ్న హస్పిటల్ వైద్యులు డా. బోడ దీపక్ రెడ్డి, పలు ఆరోగ్య సమస్యలు జాగ్రత్తలు పోషక అహార విలువలపై అవగాహన కల్పించి పలువురికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్పూర్తి సేవాసదన్ ప్రతినిధి సీనియర్ కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ మట్టేడ, వయోజన విద్యా కేంద్రాల ఉపాధ్యాయులు జ్యోతి, ప్రసన్న, శిరిషా, మహేష్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చేయూత

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామానికి చెందిన మండల నర్సయ్య గత కొద్ది రోజుల క్రిందట అనారోగ్యంతో మృతిచెందగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఆయన ఐదువేల రూపాయల నగదుతోపాటు ఇరువై ఐదు కిలోల బియ్యాన్ని మృతి చెందిన కుటుంబానికి అందజేశరు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుక శ్రీనివాస్, బండారి రాజేష్, ఆవుల హరీష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని వార్త

# పాఠశాలకు బీరువా వితరణ

-రూ.70 వేల విలువగల బీరువా

-ఉపాధ్యాయున్ని అభినందించిన తోటి ఉపాధ్యాయులు

<u>కోనరావుపేట,ప్రభాతవార్త:</u>



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు బీరువాను కమల్‌నయన్ అందజేసినట్లు హెచ్ఎం ఎల్లయ్య తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కమల్‌నయన్ రూ.70 వేల విలువగల బీరువాను పాఠశాలకు విరాళంగా అందజేశారని అన్నారు. పాఠశాలలో వివిధ రకాల వస్తువులను నిల్వ చేసేందుకు సరైనా వసతలు లేకపోవడంతో స్పందించిన ఉపాధ్యాయుడు కమల్ నయన్ బీరువాను విరాళంగా పాఠశాలకు అందజేయడం అభినంద నీయమన్నారు. కమల్‌నయన్‌ను తోటి ఉపాధ్యాయులు శ్రీనివాస్,అశోక్, అస్మాబేగం,రమాదేవిలు, రవీందర్‌లు అభినందించారు.

# కబడ్డీలో పోటీల్లో చెక్కపల్లి జట్టు విజేత

-కోనరావుపేటలో ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

-విజేతలకు నగదుతోపాటు ట్రోపీల అందజేత

<u>కోనరావుపేట,ప్రభాతవార్త:</u>



కోనరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో వేములవాడ అర్బన్ మండలం చెక్కపల్లి జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారం గ్రామంలో దండు సంజయ్ జయంతి పురష్కరించుకోని స్మాకర్థాం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను స్నేహితులు నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన, ఈ పోటీల్లో పలు జట్లు పాల్గోనగా, మొదటి స్థానంలో చెక్కపల్లి నిలువగా, ఆ జట్టుకు నిర్వహకులు రూ.10 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. రెండవ స్థానంలో అనుపురం నిలువగా రూ.5 వేల నగదు ట్రోఫీని అందజేశారు. ప్రతి యేటా సంజయ్ పేరిట కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని స్నేహితులు తెలిపారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎన్గల్ గ్రామంలో ఎలుగుబంటి సంచారం

<u>చందుర్తి, ప్రభాతవార్త.</u>

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఎలుగుబంటి సంచరించడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామ శివారులో కొత్త చెరువు, నక్క ఒర్రె ప్రాంతంలో గత రెండు రోజుల నుంచి ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు రైతులు తెలిపారు. శుక్రవారం ఓ రైతు తన పత్తి చేనులోని వ్యవసాయ పనులు చేస్తుండగా, ఎలుగుబంటి కనపడినట్లు రైతు తెలిపారు. అటవీ శాఖ అధికారులు స్పందించిన ఎలుగుబంటి నుంచి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్

రామడుగు ప్రభాతవార్త:

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్‌సుంకె రవిశంకర్ అంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూచొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అదిష్టానం మెప్పుకోసం బండి సంజయ్‌పైన విమర్శలు చేస్తే కెసిఆర్ దృష్టిలో పడరని ఎద్దేవా చేశారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో అన్ని విధాల విఫలమయ్యారని అన్నారు. కాబట్టి ప్రజలు సుంకె రవిశంకర్‌ను ఓడించారని బండి సంజయ్‌ని విమర్శించే స్థాయి సుంకెకు ఏమాత్రం లేదని అన్నారు. బండి సంజయ్‌కుమార్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా, రెండుసార్లు కార్పోరేటర్‌గా తర్వాత పార్లమెంట్ సభ్యులుగా భారీ మెజార్టీతో గెలిచి రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీకి ఎనలేని సేవలు అందించారని వివరించారు. కొండగట్టు ప్రమాదంలో 60 మందికి పైగా చనిపోతే ఏనాడైనా బాధిత కుటుంబాలను పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చేశారా అని ప్రశ్నించారు. ప్రమాదానికి గురైనబాధిత కుటుంబాలకు తమ కేంద్ర ప్రభుత్వం తరుపున రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉప్పు రామ్ కిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్, తిరుమలపూర్ ఎంపిటిసి సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి పొచంపల్లి నరేష్, యువమోర్చా మండల ఉపాధ్యాక్షులు బందారి శ్రీనివాస్, యువమోర్చా నాయకులు పల్లపు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ భేష్ దొంకెన రాజు గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆత్మ నిర్భర బడ్జెట్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ భేష్ అని, దేశ ఆర్థిక పురోభివృద్ధి కోసం సంకల్పించిన వికసిత భారత్‌కు మూల స్థంబాలైన రైతుల, మహిళలు, యువత, పేద ప్రజలను ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా తీసుకెళ్తుందని, దేశంలో గత 10 సంవత్సరాలలో పేదరికం అంచున ఉన్న కుటుంబాలను 15 శాతం దిగువగా తీసుకెళ్ళి 125 కోట్ల భారతీయులను ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, 2047 కల్లా ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరించాడని, ఈ బడ్జెట్ నిర్మాణాత్మకంగా పనిచేస్తుందని, అవసరమైన ఉచితాలు పక్కకుపెట్టి ప్రజలు ఆర్థిక పరిపుష్టి పొందడానికి ఉపయోగపడుతుందని అన్నారు.

# ఉపాధి కూలీలకు మరణ శాసనంగా కేంద్ర బడ్జెట్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు మరణ శాసనం విధించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కోత విధించినట్టుగానే గురువారం జరిగిన బడ్జెట్ సమావేశంలో కేటాయింపులు తక్కువ చేశారని అన్నారు. ప్రజా పంపిణీ, విద్యా, వైద్యం, గృహ నిర్మాణం, ఉపాధిహామీ తదితర పథకాలకు బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా తాను కార్పొరేట్ పక్ష పాతినని నరేంద్రమోడీ మరొక సారి రుజువు చేసుకున్నారని సృజన్ కుమార్ విమర్శించారు.

## నిరుద్యోగ యువతకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ డైరెక్టరేట్ నైపుణ్య అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంకల్ప్ పథకం అమలులో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని ఎపిసిసి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కె. దేవేందర్‌రావు హాజరై మాట్లాడారు. నిరుద్యోగ యువతీయువకులందరూ ఎంప్లాయిమెంట్ కార్డును తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శిక్షణ కార్యక్రమాలకు హాజరు అవుతే నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి బ్యాగులను, సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ఉమేష్, ఎపిసిసి ప్రతినిధులు కోటేష్, షేక్‌ఫైజాన్, జిల్లా కో ఆర్డినేటర్ గుండ సునిత జగదీష్, ఎడ్ల రాజశేఖర్, ఎండిఎస్ దాని తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10 నవోదయ ప్రవేశ పరీక్ష

- ప్రిన్సిపాల్ పి. మంగతాయరు



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతి, 11వ తరగతి లో పరిమిత సీట్లకోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షను ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పి. మంగతాయరు తెలిపారు. 9వ తరగతి పరిమిత సీట్లకు గాను 1745 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా, 11వ తరగతిలో 1144 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వీరందరికి కరీంనగర్ పట్టణంలో 11 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. సాంకేతిక ఇబ్బందులు ఉంటే 9490395216, 996795402, 98851027 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## భారత్ బంద్ కరపత్రాల ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కురారం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈనెల 16వ తేదీ భారత్ బంద్‌కు మద్దతుగా కరపత్రం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై నరేంద్ర మోడీ తక్షణమే రైతులపై పెట్టిన అక్రమ కేసులను నల్ల చట్టాలను రద్దు చేస్తానని పార్లమెంట్‌లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, అన్ని కార్మిక సంఘాల తోటి రైతు సంఘాలతోటి విద్యార్థి యువజన మహిళ అందరూ కలిసి భారత్ బంద్ విజయవంతం చేయాలని, దేశవ్యాప్తంగా ఈ ఉద్యమం విజయవంతం చేయాలన్నారు.

# ఆర్నకొండ పాఠశాలలో స్నేహిత పై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికల కోసం స్నేహిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ వలు నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితులు శ్రీనివాస్, ఐసిడిఎస్ ఎసిడిపిఓ సౌజన్య, అంగన్‌వాడి ఉపాధ్యాయులు సిఆర్‌పి ఎఎన్ఎం రాజయ్య, పలువురు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఫైర్‌స్టేషన్ భవన సముదాయం పరిశీలన

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని నవోదయ సమీపంలో నూతనంగా నిర్మించి మధ్యలో పనులను ఆపివేసిన ఫైర్‌స్టేషన్ ను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ కౌన్సిలర్ కొట్టె అశోక్ పరిశీలించారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వారు ఫైర్‌స్టేషన్‌ను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు సంబోజి సునీల్, మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసి పదవి విరమణ పొందుతున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గొటె లక్ష్మణ్, కాలే సుమలత, రామ్ గొల్ల శ్రీనివాస్, పెద్దొల్ల ప్రభాకర్, కాలే ఉప్పలయ్య, కాగల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ టికెట్ కేటాయించాలని చల్ల తేజ నామినేషన్ దరఖాస్తు

తుర్కపల్లి ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి ఎంపిగా తనకు టికెట్ కేటాయించాలని చల్ల తేజ కాంగ్రెస్ పార్టీ నామినేషన్ దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో అన్ని నియోజకవర్గాల వారు తనకు కాంగ్రెస్ టికెట్ ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారని, నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్, ఉత్తమ కుమార్ రెడ్డి, జానా రెడ్డి, దామోదర్, రెడ్డి ఆశీస్సులతో భువనగిరి పార్లమెంట్ టికెట్ తనకే వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబండ వర్గాల ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలతో ముందుకెళ్తుందని, గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీసీగా గుర్తించి టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజాపేట ప్రత్యేక అధికారి దినకర్‌కు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా నియమితులైన దినకర్‌ను శుక్రవారం పలువురు శాలువాతో సత్కరించారు. ఉట్కూరి అశోక్ గౌడ్, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాసులు, జన్నె సిద్దులు, శంకర్, బీరప్పలు ఉన్నారు.



# ఈవిఎంల మొదటి స్థాయి తనిఖీ పకడ్బందీగా చేపట్టాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సంబందిత అధికారులను ఆదేశించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డిఓలు, జిల్లాలోని తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్దాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ యార్డ్‌లోని గోడౌన్‌లో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం)ల మొదటి స్థాయి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ నెల 5 నుంచి ఈవిఎంల మొదటి స్థాయి తనిఖీ చేపడుతున్నట్లు వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, సిరిసిల్ల, వేములవాడ ఆర్డిఓ కార్యాలయాల ఆవరణలో ఈవిఎం, వీవీప్యాట్‌ల అవగాహన ప్రదర్శన కేంద్రాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల కోసం కావాల్సిన సామాగ్రిని తెప్పించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటరు జాబితాను మరోసారి పరిశీలించాలని డబుల్ ఓట్లు, తప్పులు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం



చేశారు. బిఎల్ఓలతో ఇంటింటికి తిరిగి జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్, ఆర్డిఓలు ఆనంద్ కుమార్, మధుసూదన్, చీఫ్ ప్లానింగ్ అధికారి పిబి శ్రీనివాస చారి, డిఈఓ రమేష్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఒకే ఒక్కడు

**- విద్యార్థులు లేక బోసిపోయిన కిష్టంపేట పాఠశాల**

**- విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు**

**- డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు ఉపాధ్యాయులు**




**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లేకపోయినప్పటికీ ఒకే ఒక్కడు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ప్రతి రోజూ విధులు నిర్వహిస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి విద్యార్థులు లేకపోవడంతో పాఠశాల నిర్మానుష్యంగా మారింది. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి, పాఠశాలను ప్రారంభిస్తున్న విద్యార్థులు రావడం లేదు. దీంతో జూన్ నుంచి రెండు, మూడు మాసాలు ఉపాధ్యాయులు ఖాళీగా విధుల్లోనే ఉంటున్నారు. దీంతో ఉన్నతాధికారులు ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు పంపిస్తున్నారు. కిష్టంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునితోపాటు 8 మంది ఉపాధ్యాయులు, ఒక అటెండర్ ఉన్నారు. ప్రస్తుతం ఎనిమిది మంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఇతరులను పాఠశాలలకు పంపారు. పెద్దింటి అశోక్ అనే ఉపాధ్యాయుడిని హైదరాబాద్‌లో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రానికి, రాచర్ల వెంకన్నను సిరిసిల్ల నెహ్రూ నగర్ పాఠశాలకు, భాగ్యలక్ష్మిని వేములవాడ పాఠశాలకు, జక్కని శివ ప్రసాద్‌ను బండపల్లికి, జ్యోతి రాణిని బోయినపల్లికి, సంతోష్‌ను రుద్రవరం పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపారు. అలాగే అటెండర్ సుధాకర్‌ను రుద్రంగి మండల పరిషత్ కార్యాలయానికి పంపారు. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు ఒక్కరు మాత్రమే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 10 తరగతులకు గాను ఇద్దరు విద్యార్థులు మాత్రమే రికార్డులో ఉన్నారు. కానీ ఈ విద్యార్థులు పాఠశాలకు రావడం లేదు. ఉపాధ్యాయులు, విద్యార్థులు లేకపోవడంతో పాఠశాల బోసిపోయింది.

# ప్రజలు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపాలి





**- ప్రాణం ఎంతో విలువైనది హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండ, మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు**

**- రోడ్డు భద్రతా ఉత్సవాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** ప్రజలు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. 35వ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులతో ఏర్పాటు చేసిన రహదారి ఎడ్యుకేషన్ క్లాసెస్‌లో భాగంగా అవగాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, ప్రాణం ఎంతో విలువైందని మనమీద మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారనే విషయం మర్చిపోవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలను నిర్లక్ష్యంగా, ర్యాష్ డ్రైవింగ్ , రాంగ్ రూటులో, అవగాహన రాహిత్యంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒకరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మైనర్ డ్రైవింగ్ చేయడం నేరమని వారికి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దన్నారు. రహదారులు ప్రాచీన నాగరికతకు చిహ్నం అని రహదారులు పచ్చనీ నీడనిచ్చే చెట్లతో కళకలాడలే తప్ప రక్తపు మరకలతో తడిసిపోవద్దని దానికోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ నడపాలని ఎస్పీ కోరారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు, వాహనదారులతో రహదారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

**జిల్లాలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు లేఖ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భవన నిర్మాణ రంగంలో ఇసుక ప్రాధాన్యతను వివరిస్తూ, ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసారు. గతంలో నిర్వహించిన ఇసుక స్టాక్ పాయింట్‌ను సంవత్సర కాలంగా నిలిపివేయడంతో భవన నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్‌గా ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని,దీంతో భవన నిర్మాణాలు చేపట్టే వారిపై అదనపు ఆర్థికభారం పడుతుందని లేఖలో వివరించారు.ఇసుక స్టాక్ పాయింట్‌ను తిరిగి ప్రారంభిస్తే,ఇసుక అక్రమ రవాణా నిలువరించడంతో పాటు,నిర్మాణ రంగానికి ప్రభుత్వపరంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని తద్వారా నిర్మాణరంగంపై పడే అదనపు ఆర్థిక భారం కూడా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గతంలో ఇసుక స్టాక్ పాయింట్ ధరూర్ క్యాంపు రామాలయం సమీపంలో నిర్వహించాలని,ఆ స్థలాన్ని ప్రస్తుతం ప్రభుత్వపరంగా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి చెందినసుమారు ఐదు ఎకరాల స్థలాన్ని పరిశీలించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష జగిత్యాల పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర దేవాలయ పరిసరాల్లో అందుబాటులో ఉన్న 5 ఎకరాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నిర్మాణ రంగానికి అతిముఖ్యమైన అవసరమైన ఇసుకను ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉంచేందుకు స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు కోసం కృషి చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో వంద శాతం ట్యాక్స్ కలెక్షన్ జరగాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**






**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో వాణిజ్య, గృహ, నీటి పన్నుల వసూలు వంద శాతం జరగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ పరిధిలో వాణిజ్య, గృహ, నీటి పన్నుల వసూళ్లపై మున్సిపల్ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పన్నులు చెల్లింపు చేయకుండా నిర్లక్ష్యం వహించే వారికి నోటీసులు జారీ చేయాలని, జిల్లాలో ఫిబ్రవరి నాటికి 80 శాతం, మార్చి చివరి నాటికి 100 శాతం పన్నుల వసూళ్ళు జరగాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 30 సంవత్సరాలు గడిచిన వాణిజ్య దుకాణాల ట్యాక్స్‌కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్యాక్స్ కలెక్షన్ కొరకు వార్డుల వారిగా బృందాలను ఏర్పాటు చేయాలని, సానిటరి ఇన్స్పెక్టర్లకు ఏరియా వారిగా విధులు కేటాయించాలని ఆదేశించారు. పన్ను వసూలుపై ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డిప్యూటీ కమీషనర్ స్వరూపరాణి, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తారు రోడ్డు నాణ్యత పై సిఎం కార్యాలయం విచారణకు ఆదేశం



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో జెఎస్ఆర్ నిర్మాణ సంస్థ వేసిన తారు రోడ్డు నిర్మాణంలో జరిగిన అనేక అవకతవకలపై కనగర్తి గ్రామానికి చెందిన సతీష్ కుమార్ హైదరాబాద్ సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజావాణిలో డిసెంబర్ 22న ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు స్పందించిన సిఎం కార్యాలయం నుంచి వెంటనే విచారించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం తదుపరి తారు రోడ్డు నాణ్యతను పరిశీలించి వారం రోజుల లోపు నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ ను కోరుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారుడు సిటికేస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... కనగర్తి గ్రామంలో రోడ్డు నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించ చలేదని, రోడ్డుకు అడ్డంగా మధ్యలో నిలబడిన ఎలక్ట్రికల్ స్తంభాలను సైతం తొలగించకుండానే నిర్మాణం చేశారని ఆయన ఆరోపించారు.

